

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

కలెక్టర్ ఇంట్లో చోరీ

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం :

కరీంనగర్‌లోని కలెక్టర్ ఇంట్లో దొంగలు పడ్డారు. ఎన్నికల సంఘం తీసుకున్న చర్యల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న బి.గోపి హైదరాబాద్ బదిలీ అయ్యారు. నేపథ్యంలో తెల్లవారితే హైదరాబాద్‌లో రిపోర్టు చేయాల్సి ఉండగా, తన సామాగ్రిని సర్దుకుని బెడ్రూంలో పడుకున్న సమయంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదులో కలెక్టర్ గోపి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 24గంటల పోలీసు పహారాలో ఉండే క్యాంపు కార్యాలయంలో దొంగలు పడ్డారన్న వార్త జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. క్యాంపు కార్యాలయం వెనుక వైపు గోడ దూకి దొంగ లోపలికి వచ్చారు. ముందు రూంలో ఉన్న ల్యాప్ టాప్, ఒరిజినల్ సర్టిఫికేట్లు ఉన్న బ్యాగుతోపాటు మరికొన్ని వస్తువులు దొంగిలించుకుని పోయినట్టు సీసీ ఫుటేజీలో స్పష్టం అయింది. పోలీసులు సీసీ ఫుటేజీని పరిశీలించి దొంగను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

నాలుగేళ్లకోసారి క్రికెట్.. ఐదేళ్లకోసారి ఎన్నికలు



నాలుగేళ్లకు ఒకసారి వచ్చే క్రికెట్ ప్రపంచ కప్.. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలతో బెట్టింగ్ ముఠాలకు పండగా జరుగుతోంది. క్రికెట్ మ్యాచ్‌లపై, ఎన్నికలపై జోరుగా పందేలు కాస్తున్నారు. ఒకవైపు క్రికెట్ మ్యాచ్లలో బంతి బంతికి బెట్టింగులు నిర్వహిస్తుంటే మరోవైపు ఏ పార్టీ ఎవరికి టికెట్ కేటాయిస్తుందనే దానిపై కూడా పందేలు నడుస్తున్నాయి. ఇంకోవైపు ఎన్నికల ఏర్పాట్లు తనిఖీలలో పోలీసులు తలామునకలు కావడంతో ఈ నెల రోజులు బెట్టింగ్ సీజన్‌గా మారిపోయింది.

- బంతి బంతి నుంచీ డిపాజిట్ల గల్లంతు వరకూ.. బెట్టింగ్
- కాసులు కురిపిస్తున్న పందేలు
- ఎన్నికల ఏర్పాట్లలో పోలీసులు

మిగతా 2లో...

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

2లో...

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



పకడ్బందీగా విధులు నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా
- ఎన్నికల సిబ్బందికి రెండో రోజు శిక్షణా తరగతులు

6లో...

నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

2లో...

కరాటే పోటీల్లో వేములవాడ విద్యార్థులకు పతకాలు



కరాటే ప్రతిభను చూపించిన విద్యార్థులు..

నవతెలంగాణ - వేములవాడ :

పెద్దపెల్లి జిల్లా ఎన్‌టీపీసీలో ఆదివారం నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్-14, 35, 45 కేజీల విభాగంలో జరిగిన కరాటే పోటీల్లో వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌కు చెందిన సిహెచ్ సూర్య సుశీల్, హంసిని స్కూల్‌కి చెందిన ఏ.హరిహరన్, సిరిసిల్ల పట్టణంలోని కేంద్ర విద్యాలయానికి చెందిన శివ చరణ్ తేజ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గౌతమ్ మోడల్ స్కూల్ కరిస్పాండెంట్ బుర్ర ఉమా రమేష్, ప్రిన్సిపల్ రమేష్, హంసిని స్కూల్ కరెస్పాండెంట్ సంతోష్‌తోపాటు అధ్యాపక, బృందం విద్యార్థులు అభినందించారు.

నీటిలో దిగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ - గంభీరావుపేట :



మత్యువాత పడిన సత్తయ్య

నీటిలోకి దిగిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేటకు చెందిన సత్తయ్య (38) స్థానికంగా ఉంటూ కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అప్పుడప్పుడు షికారి కూడా చేస్తుంటాడు. మంగళవారం ఇంటి నుంచి బయలుదేరిన సత్తయ్య రాత్రికి ఇంటిని చేరుకోకపోవడంతో తెలిసిన వారి దగ్గర వెతికిన ఎలాంటి ప్రయోజనం లేదు. అనుమానంతో బుధవారం నర్మాల ప్రాజెక్టు వద్ద వెతకగా రెండు బండల వద్ద సత్తయ్యకు చెందిన బట్టలు, చెప్పులు కనబడడంతో నీటిలో చూడగా బండరాళ్ల మధ్య ఇరుక్కుపోయి సత్తయ్య ఉండటంతో షికారికి వెళ్లి నీటిలో దిగి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి సంక్షేమ ఫలాలే మా ప్రచార అస్త్రాలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం ఫలాలే తమ ప్రచార అస్త్రాలని ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఎలగందుల అనసూయ నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు హసన్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నర్సింహరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

నాలుగేళ్లకోసారి క్రికెట్.. ఐదేళ్లకోసారి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

కాసులు కురిపిస్తున్న పందేలు

ప్రపంచ కప్ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులకు క్రికెట్ ఫీవర్ పట్టేసింది. దీంతో బెట్టింగ్ ముఠా రంగంలోకి దిగింది. మ్యాచ్‌లు భారత్ లోనే జరుగుతుండడంతో పందేల నిర్వాహకులలో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. బెట్టింగ్ నిర్వాహకులు సెంటర్లు, కస్టమర్లు, బుకీలు పందేలపై ప్రచారం చేస్తూ ఆన్లైన్‌లో బెట్టింగు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి బాల్ వికెట్ నుంచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వరకు జోరుగా పందేలు కాస్తున్నారు. అఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్, ఇంగ్లాండ్ వంటి జట్లను ఓడించడంతో క్రికెట్ బెట్టింగులు కూడా గట్టిగానే సాగుతున్నాయి. పాకిస్తాన్ ఇండియా జట్ల మ్యాచ్ల సమయంలో పెద్ద ఎత్తున పందేలు జరుగుతున్నాయి.

దావతుల్లో ఎన్నికల బెట్టింగులు..

క్రికెట్‌తోపాటు ఈసారి ఎన్నికల బెట్టింగ్ కూడా జోరుగా సాగుతున్నదని సమాచారం. అభ్యర్థులు కార్యకర్తలు గెలుపోటములపై బేరీజులు వేస్తూ ప్రచార హోరు సాగిస్తున్నారు. సాధారణంగా శివారు ప్రాంతాల్లో దావతులు జరుగుతుండడంతో పొలిటికల్ బెట్టింగ్ నిర్వహిస్తుంటారు. ఎన్నికల ఫలితాల విడుదల సమయంలో గెలుపోటములపై పందేలు కాస్తుంటారు. కానీ ఈసారి శాసనసభ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో బెట్టింగ్ రాజాలు కూడా ఏ పార్టీ ఎవరికి సీట్లు కేటాయిస్తుందని అంశం నుంచే పందేలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నుంచి ప్రారంభమైన బెట్టింగ్ ఆఫర్లు ఫలితాల విడుదల వరకు సాగేలా కనిపిస్తున్నాయి. గట్టి పోటీ బరిలో ప్రముఖులు ఉన్న నియోజకవర్గాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిసింది దీనికితోడు సెంటిమెంటు సమీకరణలతో కూడిన సీట్లలో అభ్యర్థుల గెలవడంలపై బెట్టింగ్ సాగుతోంది. సీటు, ఓటు శాతం, డిపాజిట్ల గల్లంతు, రాష్ట్రంలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు.. ఇలా ప్రతి అంశాన్ని బెట్టింగ్‌కు వినియోగించుకుంటున్నారు.

ఎన్నికల ఏర్పాట్లలో పోలీసులు

సాధారణంగా క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంలో పోలీసులు అలర్ట్‌గా ఉంటారు. పాత నేరస్తుల కదలికలపై కన్నేసి ఉంచుతారు. గతంలో ఇలా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులను పట్టుకున్న సందర్భాలు అనేకం. కానీ ఈసారి క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్‌లు ముగుస్తున్నా ఇప్పటివరకు ఒక్క బెట్టింగ్ కేసును కూడా పోలీసులు చేదించలేకపోయారంటే ఎన్నికల ఏర్పాట్లు మద్యం, నగదు, హవాలా తనిఖీలలో పోలీసులు బిజీ అవడంతో బెట్టింగ్ ముఠాల హవా నడుస్తోంది. ఈసారి పోలీసులు ఎన్నికల హడావిడిలో ఉండటాన్ని బెట్టింగ్ మాఫియా అవకాశంగా మార్చుకుంటోంది.

నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



నవతెలంగాణ-పెద్దపల్లి : అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అదనపు కలెక్టర్‌లు జే.అరుణశ్రీ, శ్యామ్‌ప్రసాద్‌లాల్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్షించారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ ఫారంలు ఆన్‌లైన్‌లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థి ఫొటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్‌లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని నామినేషన్‌కి వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్‌పై ప్రదర్శించాలన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే..

- బలిదానాల తెలంగాణ దొరలపాలైంది
- మహనీయుల వారసులు బీఎస్పీ అభ్యర్థులే
- రాష్ట్రంలో బీఆర్ఎస్ సభలు బహిష్కరించాలి, వారివన్నీ ఫేక్ సర్వేలు
- బీఎస్పీ స్టేట్ ఛీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : బీఆర్ఎస్ నేతలు ఫేక్ సర్వేలు చేస్తున్నారని, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, వారి దోస్తీ చూస్తే సిగ్గేస్తున్నదనిబీఎస్పీ స్టేట్ ఛీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కేటీఆర్ గెలుపు కోసం సిరిసిల్లలో స్థానికులకు టికెట్టు ఇవ్వలేదని, మహనీయులు మన జీవితాలు కోసం ప్రాణాలు త్యాగాలు చేశారని, వారి వారసులు బిఎస్పీ అభ్యర్థులేన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ సభలను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన బీఎస్పీ మహా సింహగర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా వచ్చి, జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రగతి భవన్‌లో ఒక బహుజనులు కూర్చొనే వరకు ఆగుడు లేదు.. మడమే తిప్పేది లేదన్నారు. రూ.1లక్ష 15వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నిండా ముంచాడని, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ కుంభకోణం చేసిన ఘనత కెసిఆర్ దేనన్నారు. టికెట్టు ఇవ్వకుండా ముదిరాజులను కేసీఆర్ మోసం చేశాడని, ఒక్క శాతం లేని వెలమలలు 16టికెట్లు ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎందరో బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలైందని, సామాజిక తెలంగాణ రాలేదని, అద్భుతమైన తెలంగాణగా మార్చుకుందామన్నారు. మన బిడ్డలను రాజకీయంగా వద్దని, కేటీఆర్ సిరిసిల్లలో వందల ఎకరాల భూమిని కబ్జా చేశాడని ఆరోపించారు. బహిరంగ సభలో సిరిసిల్ల వేములవాడ బీఎస్పీ అభ్యర్థులు పిట్టల భూమేష్, గోలి మోహన్, బీఎస్పీ నేతలు అంకని భాను, వరదవెల్లి స్వామిగౌడ్, ఎనగందుల వెంకన్న, బట్టు రామచంద్రం, లింగంపల్లి మధుకర్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, వారు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం జిల్లాలో చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం ఆమె పరిశీలించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, చిగురుమామిడి మండలాలకు చెందిన పీఓ, ఏపీఓలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. అనంతరం ఉజ్వల పార్క్ వద్ద పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజకవర్గం స్ట్రాంగ్ రూం, డిస్ట్రీ బ్యూషన్ కేంద్రం, పార్కింగ్‌ను పరిశీలించారు. పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లా నుండి పంపించే ప్రతి నివేదికను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్‌లు కనకయ్య, అనుపమరావు, ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ ఓదెల:
మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తుడి రాజేశం, దాసరి శ్రీనివాస్, దొడ్డి మొండి, పెండెం వెంకయ్య, దాసరి మధునమ్మ, దాసరి రాజు, రాయిల్ల చంద్రయ్య, మకొలిపాక స్వామి, ఉడిగే వీరేషం, పెండెం కుమార్, తుడి సది, మద్దికుంట రవి, దాసరి రమేష్, మద్దికుంట జెశంధర్, తుడి రాజయ్య, మద్దికుంట శ్రీనివాస్, చెరుకు తోట శ్రీని వాస్, కొట్టె రమేష్‌లతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులను పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల విజయరమణారావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో విజయరమణారావు

గౌడ సంఘం కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-సుల్తానాబాద్ రూరల్:
సుల్తానాబాద్ మండలంలోని కను కుల గ్రామంలోగౌడ సంఘం ఆధ్వ ర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షుడిగా మెరుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్య క్షుడిగా మాచర్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా కామగోల శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఇల్లందుల వీరయ్యగౌడ్, ఇల్లందుల కృష్ణగౌడ్, గుర్రం సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల జోరు

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో నిత్యం బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యం గా చేరికలు జోరందు కుంటున్నాయి. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన మైనారిటీ యువకులు ఆరిఫ్, ఇమ్రాన్, సల్మాన్, వాసీం, సఫీ ఉద్దీన్, అలీం, ఇమ్రాన్, బబ్లూ లు పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్, వైస్ చైర్మన్ అన్నేడి మహిపాల్‌రెడ్డి, బీసీ మండలాధ్యక్షుడు గరిగంటి కుమార్‌బాబు, సర్పంచ్ గడ్డం వసంత-మోహన్‌రెడ్డి, రైతు సమితి జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంతరెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు నల్లంగి సదయ్య, అన్నేడి నిశాంత్‌రెడ్డి, తడిగోప్పుల శ్రీనివాస్, నాగరాజు, ఈసారపు రమేష్, పురం రమణ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.


కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి

వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

నవ తెలంగాణ- పెద్దపల్లి
కనీస మద్దతు ధరపై వరి ధాన్యం కొనుగోలును జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్‌ఖాన్ ప్రారంభించారు. బుధవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి 2,203 కామన్ రకం ధాన్యానికి 2,183 రూపాయలు ఒక క్వింటా లుకు నిర్ణయించినా, జిల్లాలో 31 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల పాల్గొన్నారు.

రిటైర్డ్ సింగరేణి కార్మికుడి నేత్ర దానం

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ: ఆర్కే న్యూటెక్ మైన్‌లో సర్దార్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన కొంకుముట్టి శ్రీనివాస్ తన మరణానంతరం ఇద్దరు అంధులలో వెలుగులు నింపాలనే ఆశయంతో సదాశివ ఫౌండేషన్‌కు బుధ వారం తమ అంగీకార పత్రం అందించారు. నేత్రదానానికి ముందుకు వచ్చి న శ్రీనివాస్‌ను సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అధ్య క్షుడు శ్రవణ్‌కుమార్, సలహాదారులు రమేష్, దేవేందర్, కమాన్‌పూర్ లయ న్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అభినందించారు.

భార్యే.. హత్య చేయించింది

- ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య
- యాక్సిడెంట్‌గా చిత్రీకరించేందుకు పథకం
- 48 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ, కోల్‌సిటీ
ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన కేసులో నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. పోలీసుల వివరాల మేరకు.. అక్టోబర్ 29న రాత్రి రామగుండం పరిధిలోని మాల్యాలపల్లి సబ్ స్టేషన్ సమీపంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కెనాల్‌లో ఓ వ్యక్తి చనిపోయి ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో రామగుండం ఎస్సై వెంకటేష్, సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి 8 ఇంక్లయిన్ పరిధి పోతనకాలనీలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగి లావుడ్యా మధుకర్(30)గా గుర్తించారు. దీనిని అనుమానాస్పద మృతిగా పరిగణించిన పోలీసులు మరుసటి రోజు ఉదయం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మధుకర్ భార్య నునావత్ రమ తన ప్రియుడు గోవర్ధన్‌తో పాటు మరో ఇద్దరి సహకారంతో భర్తను హత్య చేయించినట్లు పోలీసుల విచారణలో తేల్చారు.


వివరాలు ప్రకటిస్తున్న ఏసీపీ, ముసుగులతో నిందితులు

సంఘటనకు కారణాలు..

పోతనకాలనీలో ఉంటున్న రమకు ఓ పెళ్లి సంబంధం విషయంలో దరావత్ గోవర్ధన్‌తో పరిచయం ఏర్పడింది. అది వారి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. గోవర్ధన్ తరచుగా రమ ఇంటికి రావడం, ఆమెతో అధికంగా ఫోన్‌లో మాట్లాడుతుండడంతో మధుకర్‌కు తన భార్య రమపై అనుమానం వచ్చింది. ఇది గ్రహించిన రమ ప్రియుడితో కలిసి మధుకర్ అడ్డుతొలగించాలని భావించింది. మధుకర్‌ను హత్య చేసేలా గోవర్ధన్‌ను ఒప్పించింది. మధుకర్‌కు మద్యం తాగించి, హత్య చేసి దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిస్తే, తన భర్త జాబ్ కూడా తనకే వస్తుంది అని రమ, గోవర్ధన్‌తో కలిసి ప్లాన్ చేసింది.

హత్య చేసిన తీరు..

అక్టోబర్29న ఉదయం డ్యూటీ వెళ్లిన మధుకర్ మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే రమతో టచ్‌లో ఉన్న గోవర్ధన్ అతని స్నేహితులు నాగరాజు, లక్ష్మణ్‌తో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హర్‌రావు మండలం, నాచారం గ్రామం నుంచి వారి పథకాన్ని అమలు చేసేందుకు ఇనుప రాడ్ తీసుకుని బైక్‌ల మీద బయలుదేరారు. రాత్రి ఏడు గంటలకు వారు గోదావరిఖని చేరుకున్న అనంతరం గోవర్ధన్ రమకి ఫోన్ చేసి చేసి మధుకర్‌తో మాట్లాడారు. మద్యం సేవించేందుకు బయటకి రావాలని కోరారు. బైక్ పై గోదావరిఖని చేరుకున్న మధుకర్ ఫైవ్ ఇంక్లైన్ వద్ద నిందితులను కలసుకొని రాజారాణి వైన్‌షాప్‌లో మద్యం కొనుగోలు చేశారు. అనంతరం వారంతా మాల్యాలపల్లి సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని రోడ్డు పక్కన ఉన్న చెట్ల వద్ద మద్యం తాగుతుండగా గోవర్ధన్ తన వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో మధుకర్ తలపై గట్టిగా బాదాడు. గోవర్ధన్ స్నేహితులు నాగరాజు, లక్ష్మణ్ సైతం ఇనుపరాడ్‌లతో గట్టిగా కొట్టడంతో మధుకర్ అక్కడిక్కడే మృతిచెందాడు. దీనిని నిర్ధారించుకున్న నిందితులు మృతదేహాన్ని మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కెనాల్‌లో పడేసి, మధుకర్ బైక్‌ను ధ్వంసం చేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరించారు. ఈ విషయం గోవర్ధన్, రమకు వాట్సప్ కాల్‌చేసి చెప్పి నిందితులంతా అక్కడి నుంచి పారిపోయారు. అనంతరం రమ మధుకర్ తల్లిదండ్రులు, బంధువులకు ఫోన్ చేసి తన భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు ఏడుస్తూ నటించింది.

భార్యపై అనుమానంతో ఫిర్యాదు..

మధుకర్ మృతిపై తల్లిదండ్రులు, సోదరులు ఆయన భార్య రమపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టగా ఈ హత్యలో రమతో పాటు మరో ముగ్గురు పాత్ర ఉన్నట్లు తేలింది. నిందితులు సైతం వారి నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు విలేకరులకు వెల్లడించారు. ఆయన వెంట రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై వెంకట్ ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బుధవారం సుల్తానా బాద్ మండలంలోని పలు గ్రామాలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి వందలది మంది కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడు తూ గాలిలో మేడలు కడుతూ ప్రజలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు నోముల రాజిరెడ్డి రైతు సమన్వయ సమితి మండల్ డైరెక్టర్, ఉపసర్పంచ్ అన్నేడి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు విరవేని ఐలయ్య, కొల్లురి రాములు, దరుముల మల్లయ్య సంఘం అధ్యక్షుడు, చిక్కుడు రాజు, మర్రి శ్రీనివాస్, వనపర్తి శ్రీనివాస్, పూసల రవి, రాయమల్లు, రాజయ్య, శ్రీనివాస్, సిరికొండ రాయమల్లు, పెర్క మల్లేశం, పిడుగు స్వామి, మరియు సురుకొంటి శారదావ్వ, చిక్కుడు లచ్చవ్వ, దేవేంద్రవ్వ, బళ్ళ లచ్చవ్వ, ఎరుక సుగుణవ్వ, బళ్ళ కనుకయ్య, ఓదెవ్వ, మల్లికా మరియు గుడికందుల అనిల్, కిరణ్, రాజేష్, వంశీకృష్ణ, శివకృష్ణ, ఆదిత్య, అజయ్, వినయ్, మల్లికార్జున్, అంజి, వనపర్తి వినయ్, గోపాల్, శశిలతో పాటు అల్లిపూర్ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు వార్డు సభ్యులు ఎండీ. సైపుద్దీన్, ఇమ్రేజ్ బేగ్, అహ్మద్ బేగ్, వసీం, సల్మాన్ బేగ్, ఆరిఫ్ బేగ్, గౌస్ బేగ్, ఖాదర్, షఫీ, సికిందర్, ఇమ్రాన్, జలల్, నవీద్, సమీర్, కలిం, బాబా, నల్లగొండ మల్లయ్య, వేల్పుల ఐలయ్య, పోచమల్లు, దుర్గ య్యతో పాటు పలువురు పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణా రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో విజయరామణారావు

మాజీ కరస్పాండెంట్ మృతికి శ్రద్ధాంజలి

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సెయింట్ మాథ్యూస్ స్కూల్ మాజీ కరస్పాండెంట్ అరవింద్ నాయర్ ఇటీవల హార్ట్ ఎటాక్‌తో మృతిచెందగా ఎన్టీపీసీ ఏఆర్ఆర్ గార్డెన్‌లో ప్రభుత్వ ఆమోదిత పాఠశాల సంఘం నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ కరస్పాండెంట్ సంఘ నాయకులు సంస్మరణ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అరుకాల రామచంద్రారెడ్డి, అదర్ సండే సమ్మారావు, బందారపు యాదగిరి గౌడ్, కొత్త శ్రీనివాసరెడ్డి, భోగ నాగరాజు వెంకట్, మడిపల్లి మల్లేష్ తదితరులున్నారు.

మహిళా శక్తిని ఏకం చేస్తాం

- 18వ డివిజన్ కార్పొరేటర్ బాదే అంజలీదేవి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
మహిళా శక్తిని ఏకం చేసి రామగుండంలో కోరు కంటి చందర్‌ను గెలిఎ స్తామని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదే అంజ లీదేవి అన్నారు. బుధ వారం 18వ డివిజన్ అల్లూరులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమంలో దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. కారు గుర్తుకు ఓటుకు వేసి కోరుకంటి చందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో 18వ డివిజన్ అధ్యక్షు రాలు మబ్బు శకుంతల, బాదే తిరుపతమ్మ, శారద, లత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న అంజలీదేవి

రామగుండం ప్రజలను డబ్బుతో కొనలేరు

- మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ప్రజలను డబ్బుతో కొనలేరని, డబ్బుల సంచులతో వస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం ప్రజా బలం తనవైపు ఉందని ఆయన అన్నారు. రామ గుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు కాలనీ, కేసీఆర్ కాలనీలో సోమారపు సత్యనారాయణ బుధవారం తన ప్రచారాన్ని కొనసాగించారు. సీపీఐ నాయకులు నాయకులు ఆమని శివప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు, పెద్దమనుషులు 100 మంది సోమారపునకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, రవి, కష్ణ, బిక్షపతి, బండారి రాయమల్లు, వీరన్న, దీటి వెంకటస్వామి, చంద్రశేఖర్‌గౌడ్, కిషన్‌రావు, సురేష్, సత్యం, రాయలింగు, డేవిడ్, సురేష్ ఉన్నారు.


కండువాలు కప్పుతున్న సత్యనారాయణ

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కోతలతో కారు చీకట్లే

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలతో కారు చీకట్లు కమ్ముకుంటాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం తాడిజెర్రి, రంగారావుపల్లి, గోపాల్‌రావుపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రచార సభల్లో మాట్లాడుతూ బీజేపీకి ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం పది సంవత్సరాలు వెనుకకు పోతుందని అన్నారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, పేదలకు 400కే వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల బీమా కల్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని, అభివృద్ధి చేసేటోన్ని అందుబాటులో ఉండేటోన్ని మరోకసారి దీవించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను, మహిళలను, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ కార్యదక్షతను తెలుపుతుందన్నారు. పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దబోతుందని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, కొండగట్టు ఆలయ ధర్మకర్త పుల్కం నర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచులు రామిడి కనకమ్మ, పాశం స్వప్న, మల్లేశం, ఆకుల శంకరయ్య, వేముల దామోదర్, మేచినేని నవీన్‌రావు, కంకణాల విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ అల్వాల తిరుపతి, పాశం కుమార్, తదితరులు పాల్గొన్నారు.



గంగాధర : ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సుంకె రవిశంకర్‌కు బేడబుడగజంగాల ఏకగ్రీవ మద్దతు

నవతెలంగాణ - రామడుగు

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన బేడ బుడగజంగాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షుడు కోడగంటి అంజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా సుంకె రవిశంకర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుడైన సుంకె రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుంటామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే జరుగుతుందని విశ్వసించి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించినట్టు తెలిపారు.



రామడుగు : ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



నవతెలంగాణ - కరీంనగర్ : మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమై న చర్య అని బీఆర్ఎస్ కరీంన గర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. బుధవారం నగరంలోని ఆయన మీసేవా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓటమి భయంతోనే హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ 60లక్షల కార్యకర్తలు ఉన్న కుటుంబం అన్నారు. బీఆర్ఎస్ కుటుంబంలో ఏ ఒక్కరిపై దాడి జరిగినా అది బీఆర్ఎస్ కుటుంబంపై చేసిన దాడిగా భావిస్తామన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీల గారడీ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరనే హత్యా రాజకీయాలకు తెరలేశారని ఆరోపించారు. ప్రభాకర్‌రెడ్డి ప్రజానాయకుడు.. దుబ్బాకలో ఆయన గెలుపును అడ్డుకోవాలని హత్యా యత్నం చేసి ప్రచారానికి దూరం చేశారని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆయనకు భారీ మెజార్టీతో గెలిపించుకుంటారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నుంచే బీఆర్ఎస్ విజయఢంకా మోగిస్తుందన్నారు. దాడికి నిరసనగా జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్‌కు వినతిపత్రాలను అందజే స్తామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, నగర యూత్ అధ్యక్షుడు కుల్దీప్, కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, 37వ డివిజన్ అధ్యక్షుడు ఆరె రవి, 55వ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ అభివృద్ధికి కృషిచేస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని బోర్నపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల, గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. 30రోజుల తర్వాత వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత మనకందరిపై ఉందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో 24 వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు నాంపెల్లి శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, వేముగంటి రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి సంపత్‌రావు, కేశబోయిన రవి, కొడగాని రాజన్నలతో పాటు 150మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు మండల తిరుపతి, శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి దారుణం'

నవతెలంగాణ - కరీంనగర్

బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అని సర్దార్ రవిందర్ సింగ్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హింసను ప్రోత్సహిస్తుందని, కాంగ్రెస్ పాలనలో దేశ వ్యాప్తంగా అనేక హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి అన్నారు. అనేక దశాబ్దాలుగా ఒకే కుటుంబ పాలనలో కొనసాగుతున్న కాంగ్రెస్ కేసీఆర్‌ను కుటుంబ పాలన అనడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తెలంగాణపై ఎలాంటి అవగాహన లేకుండా ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, గాలి రవీందర్ యాదవ్, ఉమజార్, భాస్కర్ రావు, జయంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా దంపతులకు దత్తత ఉత్తర్వులు

నవతెలంగాణ - భగత్‌నగర్



మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ శిశు గృహంలో పెరుగుతున్న సంవత్సరం చిన్నారిని గత నెలలో దత్తత తీసుకున్న నల్గొండ జిల్లా దంపతులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం అందజేశారు. స్పెషలైజడ్ అడాప్షన్ ఏజెన్సీ, కరీంనగర్ ఆధ్వర్యంలో గత నెలలో ఏడాది వయసున్న పాపను నల్గొండ జిల్లాకు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా దత్తత తీసుకున్న దంపతులు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ పిల్లలు లేకుండా నిరుత్సాహంతో ఉన్న తాము దత్తత కోసం మహిళ, శిశు సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. పాపను దత్తత తీసుకున్నప్పటి నుండి సంతోషంగా ఉన్నామని తెలిపారు. పాప ఆలనా పాలన గురించి దత్తత తల్లిదండ్రులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ శాంత, ఐసిపిఎస్ సిబ్బంది తిరుపతి, తేజస్విని, రమేష్ పాల్గొన్నారు.

ఆపదలో అపన్న 'హస్తం'

క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించిన ప్రణవ్



నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకున్ని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అంబులెన్స్‌లో ఆస్పత్రి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. కేశవపట్నం మండల కేంద్రానికి చెందిన రాజు అనే చిరు వ్యాపారి తన ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్ తన పనినిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాల సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపాలయ్యాడు. అటు వైపుగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ రోడ్డు పక్కన ఆపి క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు. 108 వాహనంలోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తుమ్మ రాజేందర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసు కొని, మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు.

రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్

నవతెలంగాణ - ఇల్లందకుంట

ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శనిగారపు రాములు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ఇల్లందకుంటకు చేరుకొని రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. రాములు కుటుంబాన్ని ఓదార్చి, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఇంగిల రామారావు, కసుబోసుల వెంకన్న, రవి, నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వొడితల ప్రణవ్

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన చొప్పదండి మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ - చొప్పదండి

కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ వచ్చిన పమేలా సత్పతిని బుధవారం ఆమె ఛాంబర్‌లో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పన్యాల వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మాతాశిశు ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. 200మందికి అల్పాహారాన్ని అందజేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడప కొటేష్ కుమార్, సెక్రెటరీ కంటే రామచందర్, ట్రెజరర్ గునుకుల సత్యనారాయణరెడ్డి, జోన్ చైర్‌పర్సన్ శ్రీహరిరెడ్డి, కనపర్తి రమేష్, సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

5

రాజన్న సిరిసిల్ల

గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

నవతెలంగాణ-గంభీరావుపేట

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగోమ్మలాంటి వారని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేసిన



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

అభివృద్ధిని వారికి వివరించారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, జడ్పీటీసీ విజయ లక్ష్మణ్, ఎంపీపీ కరుణ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, జెడ్పి కోఆప్షన్ హమీద్, సర్పంచ్ శ్రీధర్, ఎంపిటిసి భాగ్య, పార్టీ మండల కోఆర్డినేటర్ రాజేందర్, పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మగౌరవ సభ విజయవంతం చేద్దాం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 2న నిర్వహించే పద్మశాలీల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని హిందూ సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేష్ కోరారు. ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కోరుట్లలో నిర్వహించిన పద్మశాలి ఆత్మగౌరవ సభకు లక్ష మందికిపైగా హాజరై విజయవంతం చేశారని గుర్తు చేశారు. 70 సంవత్సరాల నుంచి సిరిసిల్లలో నాయకత్వం మార్పు జరగలేదని, రాజకీయ మార్పు కోసం తాను ముందుకు వస్తున్నట్లు తెలిపారు. గురువారం పద్మశాలీల ఆత్మగౌరవ సభకు పార్టీల కతీతంగా అధిక సంఖ్యలో పద్మశాలీలు పాల్గొని తనను ఆశీర్వదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కందికట్కూరులో కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి ప్రచారం

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని కందికట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ఆది శ్రీనివాస్‌కు ఓటేస్తామని గౌడ సంఘం తీర్మానం

నవతెలంగాణ - రుద్రంగి : రుద్రంగి మండలకేంద్రంలోని గౌడ సంఘానికి చెందిన 90 కుటుంబాల 200 మంది ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. గతంలో ఓడినా ప్రజల వెంట ఉంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్‌కే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. దొరల పాలన పోవాలంటే బీసీ బిడ్డగా ముందుకు వస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పల్లి గంగాధర్, ఉపాధ్యక్షుడు బండపల్లి భూమానందం, సభ్యులు గుగ్గిళ్ల వెంకటేష్, గుగ్గిళ్ల తిరుపతి, గడ్డం నారాయణ, గంధం మనోజ్, మోతె గంగధర్, గంధం శంకర్, సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, బీసీసెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ, ఎర్రం గంగా నర్సయ్య, కట్కూరి దాసు, గడ్డం శ్రీనివాస్, స్వర్గం పరందములు, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేగా చల్మెడను గెలిపించాలి'

నవతెలంగాణ - రుద్రంగి : కారు గుర్తుకు ఓటేసి చల్మెడ లక్ష్మి నరసింహారావును వేములవాడ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ రుద్రంగి మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో కుల సంఘాల మద్దతు కోరుతూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గంగం స్వరూపమహేష్, జెడ్పీటీసీ గట్ల మీనయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు ఏ పదవి లేకున్నా తన సొంత నిధులతో సొంత ఊరిని అభివృద్ధి చేసారని అన్నారు. సొంత నిధులతో మల్కాపేటలో బడి, గుడి నిర్మించారని.. ఆయన ఎమ్మెల్యే అయితే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలు గ్రహించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచార వాహనంపై దాడి

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ అర్బన్ మండలంలోని నందికమాన్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ ప్రచార వాహనంపై కారులో వచ్చిన నలుగురు వ్యక్తులు దాడికి యత్నించారు. ఈ దాడిలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆది శ్రీనివాస్‌కు చెందిన ఫ్లెక్సీ చినిగిపోయింది. వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సై ప్రశాంత్ పోలీస్ సిబ్బంది చేరుకొని విచారణ చేపట్టారు. ప్రచార రథంపై దాడి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నంది కమాన్ వద్దకు చేరుకొని ఆది శ్రీనివాస్ విజయం ఓర్వలేకనే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



ఇంటింటికీ చల్మెడ సతీమణి ప్రచారం



ఓటర్లతో మాట్లాడుతున్న సునీల

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సతీమణి సునీల, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ గోలి మహేష్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, సీనియర్ నాయకులు తీగల రవీందర్ గౌడ్, గజా నందరావు, లైశెట్టి మల్లేశం, చేపూరి రవీందర్, శ్రీనివాస్, కొండ నరసయ్య, వాసాల శ్రీనివాస్, టేలర్ శ్రీను, సత్య నారాయణరెడ్డి, మహేందర్, కో-ఆప్షన్ సభ్యులు బాబు, మల్లేశం వార్డు అధ్యక్షుడు రాజు, శివ, హరీష్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న రవి స్నేహితులు

ఆర్థిక సాయం

నవతెలంగాణ-గంభీరావుపేట

గంభీరావుపేట మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన భూక్య రవి మృతి చెందగా వారి కుటుంబానికి 2003-04 పదో తరగతి స్నేహితులు కలిసి రూ.31000 అందజేశారు. కార్య క్రమంలో బీఆర్ ఎస్ నేత అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలే లేని విధంగా ముంపు గ్రామాలను తీర్చిదిద్దుతా..

- యువతకు ఉపాధి కోసం కేటీఆర్ కషి..
- చల్మెడ లక్ష్మీ నరసింహారావు

నవతెలంగాణ - వేములవాడ

సమస్యలే లేని విధంగా మిడ్ మానేర్ ముంపు గ్రామాలను తీర్చిదిద్దుతానని, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి, సంకేపల్లి, రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. ముంపు గ్రామాలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, ముంపు గ్రామాల ప్రజల కడుపులోని ఆవేదన అర్థమవుతుందని, డ్యామ్ నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు కోల్పోవడంతో ఉపాధి కోల్పోయిన యువత కొరకు మంత్రి కేటీఆర్ పాత చీర్లవంచ, చింతల్ ఠాణాల్లో రూ.600కోట్లతో అమెరికా సాయంతో చేపల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, దీంతో సుమారు 6వేల మందికి ఉపాధి అవకాశం కలుగుతుందని,



పార్టీ లోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చల్మెడ..

రాబోయే రోజుల్లోనూ యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంకేపల్లి గ్రామంలో ఇటీవలే 45మంది ఇండ్ల పట్టాలు రావడానికి కృషి చేశానని, ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికై ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడటం జరుగుతుందని, ఇప్పటికే రూ.14కోట్లు వచ్చి ఉన్నాయని, మరో రూ.28కోట్లు కేటాయిస్తే ముంపు గ్రామాల్లోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీజేపీకి వేములవాడ రూరల్ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి చెల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మద్యం విక్రేత అరెస్టు



ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న మద్యం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మద్యం విక్రయిస్తున్న బత్తుల సాయిని మద్యంతో సహా పట్టుకున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించి సిరిసిల్ల నుంచి తెచ్చిన మద్యం బత్తుల సాయి ఇంటింటికి ద్విచక్రవాహనంపై తిరిగి విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. బత్తుల సాయి డోర్ డెలివరీకి ఉపయోగించిన జూపిటర్ ద్విచక్ర వాహనాన్ని, వాహనంలో దాచి విక్రయానికి ఉంచిన రూ.5వేల విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ తెలిపారు.

సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త..

- వేములవాడ రూరల్ సిఐ కష్ణ కుమార్..
- హన్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - వేములవాడ రూరల్

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల డబ్బులు దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై నేరాల నియంత్రణపై దృష్టి సారించారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా పోలీసులు క్షేత్రస్థాయిలో అవగాహన



కల్పిస్తున్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ కృష్ణకుమార్ మాట్లాడుతూ అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై వివరించారు. గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు, తెలియజేస్తే 24గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, సైబర్ కానిస్టేబుల్ రాజశేఖర్, సతీష్ హెూమ్ గార్డ్ మల్లేశం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా
- ఎన్నికల సిబ్బందికి రెండో రోజు శిక్షణ తరగతులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. బుధవారం ఐడీవోసీలోని సమావేశ మందిరంలో మాడల్ కోడ్, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీవీటీ, వీఎస్టీ సహాయ ఖర్చుల టీమ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమిషన్ పరిధిలో పని చేయాల్సి ఉంటుందని అన్నారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు రూ.10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కంటాక్స్ అధికారులకు తెలియజేయాలన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని, సి-విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలు మించ కూడదని, ఎక్కువ ఖర్చు చేస్తే డిస్క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్‌పెండిచర్ టీమ్‌లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతి అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీలు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ శిక్షణలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సీఈవో రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, పాల్గొన్నారు.


శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు

చక్కెర ఫ్యాక్టరీపై కేసీఆర్ స్పష్టమైన వైఖరి తెలియజేయాలి

- చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చక్కెర కర్మా గారాలని 100 రోజులలో ప్రారంభిస్తామని సీఎం కేసీఆర్ చెరుకు రైతులను మోసం చేశారని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. చక్కెర ఫ్యాక్టరీ లాభ సాటిలలో నడుస్తున్న ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధీనం చేసుకొని, అనంతరం చక్కెర కార్మాగాలపై కేసీఆర్ లేఆఫ్ ప్రకటించారని తెలిపారు. దీంతో కార్మికులు రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, సీఎంకు తగిన బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో పార్లమెంట్ పరిధిలో 108 మంది రైతులు ఎంపీగా పోటీ చేశారని గుర్తు చేశారు. ఈనెల 3న కోరుట్ల నియోజకవర్గంలో పర్యటిస్తున్న సీఎం కేసీఆర్ చక్కెర ఫ్యాక్టరీపై స్పష్టమైన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పునరుద్ధరణ కమిటీ చైర్మన్ గురిజాల రాజారెడ్డి, రైతు ఉద్యమ నాయకుడు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, న్యావనంది లింబారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, గుజ్జుల నర్సారెడ్డి, జాల రాజం, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.


పట్టుకున్న నగదుతో పోలీసులు

రూ.2.95 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ తనిఖీల్లో రూ.2.95 లక్షల నగదును పోలీసులు బుధవారం పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి నుంచి మెట్‌పల్లికి బైక్‌పై వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి రూ. 1,50వేలు, మహారాష్ట్ర అమరావతి నుంచి కరీంనగర్ వెళ్తున్న ఒక కారులో రూ.1,45,000 మొత్తం రూ.2 లక్షల 95 వేలకు సరైన పత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్టు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈనెల 1 నుంచి 30వతేదీ వరకు పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టొద్దని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

జగిత్యాల పట్టణాభివృద్ధికి బాటలు వేశాను..

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణాభివృద్ధికి బాటలు వేశాను అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని మిని స్టేడియంలో బుధవారం వాకింగ్ చేస్తూ, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలన లో చేపట్టిన సంస్కరణలు, నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను వివరించారు.



బీఆర్ఎస్‌తోనే దివ్యాంగులకు భరోసా

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

బీఆర్ఎస్‌తోనే దివ్యాంగులకు భరోసా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డిని, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీమంత్రి రాజేశం గౌడ్, జడ్పీచైర్ పర్సన్ దావా వసంత పాల్గొన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదన్నారు. సాక్షాత్తు ప్రధాన మంత్రి సొంత రాష్ట్రం గుజరాత్‌లో దివ్యాంగులకు రూ.600 నుంచి రూ.1000 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. అనంతరం దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసు దేవారెడ్డి మాట్లాడుతూ.. 9 ఏండ్లలో దివ్యాంగుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,300 కోట్లు కేటాయించిన్నారు. ప్రస్తుతానికి రూ.4016 పెన్షన్ ఇస్తున్నామని, రానున్న రోజుల్లో దశలవారీగా రూ.6016కు పెంచుతామని తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు లంక దాసరి శ్రీనివాస్, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న న్యాయవాదులు

జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది ఎర్ర నరసయ్య, పులి శెట్టి శ్రీనివాస్, పాండురంగ విట్టల్ శశిధర్, అనుమల్ల భుజంగం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, సీనియర్ న్యాయవాదులు పోతంశెట్టి సతీష్ రాజ్, శ్రీపాల్‌రెడ్డి, భూసారపు శ్రీనివాస్‌గౌడ్, చీటీ రామకృష్ణారావు, రామిడి జగన్, చింత శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోవిందారంలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలంలోని గోవిందారంలో కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ నాయకులు, మన్నెగూడ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, తోకల నర్సయ్య, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, నీరటి మల్లేశం, ప్రధాన కార్యదర్శి జంగంపల్లి విజయ్, సర్పంచ్ లచ్చా నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏలేటి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లపు శేఖర్, అనిల్, వెంకటేష్, శ్రీనివాస్, ప్రదీప్,రాకేష్, తిరుపతి అనిల్, లింగమూర్తి, చందు ,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, లక్ష్మీ నర్సయ్య, చాంద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తాం

- కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

నవతెలంగాణ-మల్లాపూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చక్కెర కర్మాగారాన్ని తిరిగి పున: ప్రారంభిస్తామని కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం మండలంలోని ముత్యంపేటలో కార్యకర్తలు, మహిళలకు నర్సింగరావుకు స్వాగతం పలికారు. అనంతరం ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ అల్లూరి మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, యువజన లీడర్ బొల్లం రఘు, మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి రామా గౌడ్, మాజీ ప్రజా పతినిధులు, సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన మాజీ మంత్రి స్వర్గీయ వర్దినేని వెంకటేశ్వర్‌రావు ఇక్కడ ప్రభుత్వ రంగంలో చక్కెర ఫ్యాక్టరీ నిర్మించారని అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన వెంటనే ఫ్యాక్టరీ ప్రారంభం చేస్తామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కూడామాట ఇచ్చారని గుర్తు చేశారు. కోరుట్లలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు పశువైద్య కళాశాల ఏర్పాటు చేశారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఇంజనీరింగ్ కళాశాలను ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఇక్కడి నుండి తరలించు కపోయి హైదరాబాదులో వ్యాపారం చేసుకుని లాభాలు అర్జి స్తున్నాడరని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కిసాన్ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లూరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, కటకం గంగారెడ్డి, విజయ్, రామా గౌడ్, బొల్లం ప్రకాష్, గోడిశెల నరసయ్య, అల్లూరి శ్రీనివాస్ రెడ్డి, నయీమ్, శశిధర్ రెడ్డి, కడకుంట్ల సాయి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు..


సమావేశంలో మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

గ్రామాల్లో నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూరు గ్రామంలో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్‌రావు, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరత్ రెడ్డి, రైతు అధ్యక్షులు మాదం భూమన్న పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ జవాన్ల కవాతు

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి పట్టణంలో బీఎస్ఎఫ్ జవాన్లు, సివిల్ పోలీసులు బస్టాండ్ నుంచి మనోహర్ గార్డెన్ వరకు కవాతు నిర్వహించారు. ముందుగా జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు జండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ భీమ్ రావు, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్‌కుమార్ సింగ్,దీపక్ దేక, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు చిరంజీవి, కిరణ్, ఉమ సాగర్, నవీన్, కిరణ్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

మీడియాకు పోల్ ప్రిపరేడ్‌నెస్ వర్క్‌షాప్

నవతెలంగాణ-గోదావరిఖని:
టీఎస్ఎల్‌పీకు సాధారణ ఎన్నికలు నేపథ్యంలో రామగుండం కమిషనరేట్‌లో మీడియాకు పోల్ ప్రిపరెడ్‌నెస్ వర్క్‌షాప్‌ను రామగుండం సీపీ రెమా రాజేశ్వరీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 9 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో పాక్షిక అసెంబ్లీ నియోజకవర్గాల వివరాలు పెద్దపల్లి జోన్ మంథని అసెంబ్లీ నియోజకవర్గం 4 మండలాలు, మంథని, ముత్తారం(ఎం), కమాన్‌పూర్, రామగిరి, పాలకుర్తి మండలంలోని 04 గ్రామాలు, ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలంలోని 29 గ్రామాలు, జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామం, పాలకుర్తి మండలం 3 గ్రామాలు ముంజంపల్లి, ఉండేడ, మారేడ్‌పల్లి ఉన్నట్లుగా సీపీ తెలిపారు. మంచిర్యాల జోన్‌లో ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం జన్నారం మండలంలోని 25 గ్రామాలు, సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం భీమిని మండలంలోని 3 గ్రామాలు కేస్లాపూర్, చిన్నగుడిపేట్, తిమ్మాపూర్, కన్నెపల్లి మండలంలోని 2 గ్రామాలు మాడవెల్లి, సాలెగావ్ ఉన్నట్లుగా తెలిపారు. పెద్దపల్లి మండలంలో 16 పోలీస్ స్టేషన్లు, మంచిర్యాల మండలంలో 25 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, హెూంగార్డుల పోలీసు సిబ్బందితో పాటు, పారా-మిలిటరీ (సిఎపిఎఫ్) సిబ్బందిని కూడా పోలింగ్ స్థానాలు, మార్గాలు, పోలింగ్ అధికారులు, వస్తువుల రవాణా, రిసెప్షన్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలకు భద్రత ఏర్పాటు చేయడంలో సమర్థవంతంగా వినియోగిస్తారని తెలిపారు.



మాట్లాడుతున్న సిపి రెమా రాజేశ్వరీ

రామగుండం కమిషనరేట్‌లోని నామినేషన్ కేంద్రాలు 6 ఉన్నాయని, తహసీల్దార్ కార్యాలయం చెన్నూరు, తహసీల్దార్ కార్యాలయం బెల్లంపల్లి, ఆర్డీవో కార్యాలయం మంచిర్యాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల టిటిఎస్ రామగుండం, ఆర్‌డిఓ కార్యాలయం పెద్దపల్లి, ఆర్డీవో కార్యాలయం మంథనిగా పేర్కొన్నారు. నామి నేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలను నిర్వహించడానికి బందోబస్తు పథకాన్ని, భద్రతా సిబ్బందిని నియ మించేటప్పుడు తమ ఇఎస్ఐ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని మీడియాకు వివరించారు. 3-11-2023 నుండి 15-11-2023 వరకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వివిధ అభ్యర్థులు నామి నేషన్లు దాఖలు చేయడానికి నామినేషన్ కేంద్రాలకు రానున్నారని తెలిపారు. శాంతి భద్రతలు, శాంతి, ప్రశాంతతను కాపాడేందుకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి 100 మీటర్ల వ్యాసార్థంలో 144 సెక్షన్, 5 లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను సమావే శపరచడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటన ఉత్తర్వులు ఉన్నాయని, తద్వారా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఓటర్ల సంఖ్య 13,64,020, మంచిర్యాల మండలంలో 6,64,603, పెద్దపల్లి మండలంలో 6,99,417 మంది ఉన్నట్లుగా తెలిపారు. తాము ఎంఎంసీ నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నామని, కమిషనరేట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో (28) ఎఫ్ఎస్‌టిల బందాలు, (28) ఎస్ఎస్‌టిల బందాలతో ఎంఎంసి 24/7 ఉల్లంఘనలపై నిఘా ఉంచామని తెలిపారు. మహారాష్ట్ర రాష్ట్రం, గడ్చిరోలి జిల్లా సిరోంచ సరిహద్దులో మంచిర్యాల జిల్లా కోటపల్లి (మీ) రాపన్‌పల్లి (వి) వద్ద (01) అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఉందని, 09 కమిషనరేట్‌లో అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో 897 పోలింగ్ స్థానాలు, 1564 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని, (237) పోలింగ్ స్టేషన్‌లు క్రిటికల్‌గా గుర్తించబడ్డాయని, 50 పోలింగ్ స్థానాలు ఎడబ్ల్యూఇగా గుర్తించబడ్డాయని, మిగిలిన (708) పోలింగ్ స్థానాలు సాధారణమైనవిగా వర్గీకరించబడ్డాయని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో 1వ దశలో (05) సెంట్రల్ పారా-మిలిటరీ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) కంపెనీలు వచ్చాయని, 2వ దశలో (11) సెంట్రల్ పారా-మిలిటరీ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) కంపెనీలు రానున్నాయని తెలిపారు. పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావుతోపాటు పలువురు పోలీసు అధికారులు, ప్రింట్, డిజిటల్ మీడియా పాత్రికేయులున్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్‌రెడ్డి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ: పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఐరెడ్డి సంపత్ రెడ్డిని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు బుధవారం తెలిపాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్‌రాజ్ ఠాకూర్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ చేరిన బీఆర్ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ అభ్యర్థి రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యం లో బుధవారం 8వ కాలని బీఆర్ఎస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి కంధుల లక్ష్మి కళ యూత్ నాయకులు కందుల ప్రశాంత్ చేరారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కార్పొరేటర్ శంకర్‌నాయక్, నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, పోగుల వీరారెడ్డి, బండ రమేష్‌రెడ్డి, కిశన్ నాయక్, రవి ఉన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

ఆర్ష ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జీఎం కాలనీ, గాంధీ నగర్, బస్ స్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూడిద హర్ష ఆధ్వర్యంలో అఖిల్ జన్మదిన పురస్కరించుకొని బుధవారం పండ్లు, చెద్దర్లు పంపిణీ చేశారు.

కొనసాగుతున్న టీఎల్‌పీ అభ్యర్థి ప్రచారం


ప్రచారం చేస్తున్న గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
తెలంగాణ లేబర్ పార్టీ నుంచి రామగుండం నియోజక వర్గ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ బుధవారం తన ప్రచారాన్ని కొన సాగించారు. ఈ మేరకు రమేష్ నగర్, ఒరియా బస్తీ, చంద్రశేఖర్ నగర్, ఎన్టీఆర్ కాలనీ ఏరియాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన కొన సాగించారు. ప్రచారంలో నాయ కులు కన్నం భాను చందర్, చెరుకు పైడి, అఖిల్ వర్మ, జక్కం కవిత, పొన్నం రజిత, శలిగంటి ఓదెలు, ఉప్పులేటి హనుమంతు, మంద రాజమౌళి, కటకం కుమారస్వామి, క్రాంతి, శ్రీకాంత్, నూనె కనకలక్ష్మి, పెండ్లి కుమా రి, అరకోటి పద్మ, ఎరుకల లక్ష్మి తదితరులున్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు


కండువా కప్పుతున్న శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ సినీ గాయ కులు గోస్కుల కొంరయ్య కుమా రుడు బీఆర్ఎస్ పార్టీ కళాకారుల సంఘం నియోజ కవర్గ ఉపాధ్యక్షుడు గోస్కుల రమేష్, జనసేన పార్టీ ముత్తారం మండలం అధ్యక్షుడు సట్ల సతీష్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బర్ల శివ కాంగ్రెస్ కండువా కప్పుకు న్నారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ కండువా కప్పి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల అధ్య క్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి తిరుపతి తదితరులున్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ఉచితంగా జిమ్ చేసే సదుపాయం కల్పిస్తా

- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ఉచితంగా జిమ్ చేసే సదుపాయం కల్పిస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం స్థానిక జవహర్‌నగర్ సింగరేణి స్టేడియంలో బుధవారం ఉదయం వాకర్స్‌ను, జిమ్ చేసే వారిని ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రక్తాన్ని చెమటగా మార్చి పనిచేసి సింగరేణి రిటైడ్ అయిన కార్మికులు వారి ఆరోగ్యం కోసం జిమ్‌కు వస్తే డబ్బులు కడితేనే జిమ్‌కు అనుమతి ఇస్తున్నామని అంటున్నారన్నారరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షుడు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు


కండువా కప్పుతున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని: తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు మద్దెల శ్రీనివాస్, బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం అధికార ప్రతినిధి ఖాజా సిరాజోద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ మునీ రుద్దీన్, బీఆర్ఎస్ 48వ డివిజన్ అధ్యక్షుడు ఎండీ నయిమ్ పాషా, బీఆర్ఎస్ కార్యకర్త ఎస్‌కె కరీం, బీఆర్ఎస్ 48వ డివిజన్ యూత్ అధ్యక్షుడు ఖాజా మజహార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బుధవారం రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా సతీష్

నవతెలంగాణ-గోదావరిఖని: కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా కందుల సతీష్ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ ఆయనను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులను అందజేశారు. సహకరించిన మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారం శ్రీనివాస్, ఉపేందర్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, ముస్తాఫా, ఎలకలపల్లి సర్పంచ్ స్వరూప రాజ్‌కుమార్, బండ రమేష్ రెడ్డికి ధన్యవాదాలు చెప్పారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
పెద్దపల్లి జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ జూల లింగయ్య, జూల ప్రేమలత బుధవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాల

నవతెలంగాణ-ముత్తారం: రోడ్డు ప్రమాదంలో బుధవారం ఓ మహిళకు గాయాలయ్యాయి. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన పోలం మల్లక్క అనే మహిళ బుధవారం కంటి పరీక్షలు చేయించుకునేందుకు ఓడేడు మానేరు వాగు దాటుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో వెళ్తుంది. గరిమెళ్ళ పెల్లి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారి కింద పడడంతో తలకు, కాలుకు గాయాలయ్యాయి. గాయపడ్డ ఆమెను హుటాహుటిన 108 వాహనంలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలంలోని శుక్రవారం పల్లె, ఖమ్మంపల్లి, ముత్తారం, సీతంపల్లె గ్రామాలల్లో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మండలం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల కార్డులపై ప్రజలకు వివరించి, కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

c
m
y
k

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ - చొప్పదండి

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా చేయాలని కరీంనగర్ ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్ర పరిధిలోని ఆర్నకొండ చెక్ పోస్టును బుధవారం తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి, అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి నగదు, లిక్కర్ సరఫరా పట్ల దృష్టి సారించాలని చొప్పదండి సీఐ గోపతి రవీందర్‌ను ఆదేశించారు. అనంతరం చెక్ పోస్ట్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి ఏర్పాట్లు అనువుగా ఉండేలా ఉంచాలని సూచించారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల కార్యాలయాన్ని పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 3 నుండి అసెంబ్లీ నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నామినేషన్ వేయడానికి ఆర్‌ఓ కార్యాలయానికి అభ్యర్థితో కలిసి ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం రికార్డ్ చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చొప్పదండి ఎన్నికల అధికారి ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్లు జక్కని నరేందర్, భాస్కర్, చొప్పదండి సీఐ గోపతి రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ మనోజ్, ఆర్ఐలు నాగరాజు, త్రిపాల్‌సింగ్ పాల్గొన్నారు.

మైనార్టీలకు ద్రోహం చేశారు..

ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలీ శర్మ



నవతెలంగాణ - కరీంనగర్ : కేసీఆర్, మిత్రపక్షమైన ఓవైసీ మైనార్టీలకు ద్రోహం చేశారని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలీ శర్మ ఆరోపించారు. ఏఐసీసీ అధికార ప్రతినిధి కరీంనగర్, వరంగల్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల ఏఐసీసీ మీడియా కన్వీనర్ డాలి శర్మ బుధవారం కరీంనగర్ జిల్లాకు వచ్చారు. స్థానిక డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాలి శర్మ మాట్లాడుతూ.. ముస్లిం రిజర్వేషన్ల పెంపుదల నుంచి ముస్లిం యువకుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం వరకు, బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయడంలో విఫలమై, వక్ఫ్ భూములను ఆక్రమణకు పాల్పడిందన్నారు. మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి వారిని మరోసారి మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 2014 మేనిఫెస్టోలో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ముస్లింల రిజర్వేషన్లను 4 నుంచి 12 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణాలు ఇవ్వకుండా ముస్లిం యువతను కేసీఆర్ మోసం చేశారని, 2015-16లో 1.53 లక్షల మంది నిరుద్యోగ ముస్లిం యువత చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించారని, 2015-2016 నుంచి ప్రభుత్వం కొత్త దరఖాస్తులను స్వీకరించలేదని అన్నారు. 9 సంవత్సరాలలో మైనారిటీలకు 11.230 కోట్లు కేటాయించగా, అందులో సగం ఖర్చు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, నాయకులు రహెమత్ హుస్సేన్, సమ్మద్ నవాబ్, అబ్దుల్ రెహమాన్, ఎస్ఏ.మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభకు తరలిరండి

తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



నవతెలంగాణ - కరీంనగర్ : భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను దేశం నుండి తరమికొట్టాలని ఈ నెల 4న కరీంనగర్‌లో నిర్వహించే తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం కోరారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనార్టీ సంఘాల ప్రతినిధులుతో కలసి ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే నిజమైన హిందువులకు, దళిత, గిరిజన ఆదివాసి, అణగారిని వర్గాలు, మైనార్టీలు, రైతులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. తెలంగాణలో మొదటి సారిగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు బీసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎంఐఎం ఓవైసీ వస్తారని తెలిపారు. సమావేశంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్‌హుస్సేన్, సముద్రాల అజయ్, జీఎస్.ఆనంద్, గజ్జెల ఆనంద్, షుక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను తక్షణం ఆపాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల డిమాండ్



మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను తక్షణం ఆపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పాలస్తీనాపై జాత్యహంకారం దాడులను ఆపాలని, పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా గుర్తించాలని, సార్వభౌమత్వాన్ని కాపాడాలని బుధవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ సాగిస్తున్న జాత్యహంకార విధానాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాపై దాడులను రాజకీయ కోణంలో చూడకూడదని తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు చనిపోయారని, వారికి ప్రపంచం అంతా సానుభూతి వ్యక్తం చేస్తుందన్నారు. ఐక్య రాజ్యసమితిలో 140 దేశాలు దాడులను ఆపాలని తీర్మానం చేశాయి, భారత్ మాత్రం మద్దతు తెలుపక పోవటం అవమానకరం అని చెప్పారు. గతంలో న్యాయం పట్ల భారత్ నిలబడిందని, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హింసాపూరితం, నేరపూరిత సామ్రాజ్యవాదానికి మద్ధతు తెలుపడం భారతదేశ ప్రజానికం ఖండించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. పాలస్తీనా ప్రజలకు ప్రజాసంఘాలతో పాటు భారత ప్రజానీకం, రాజకీయ పార్టీలు సంఘీభావంగా నిలబడాలని కోరారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దమన ఖండను భారత్‌లో రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఖండించాలని కోరారు. అమెరికా సామ్రాజ్యవాదం అండతో పాలస్తీనా భూభాగంపై ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని, అమెరికా సామ్రాజ్యవాదం నశించి, ప్రపంచ శాంతి కోసం ప్రజా సంఘాలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు మిల్కూరి వాసుదేవారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి కోనేటి నాగరాణి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్, ఎస్ఎఫ్ఐ గర్ల్ కన్వీనర్ ఎం.పూజ, ఐద్వా నాయకులు అన్నపూర్ణ, లావణ్య, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు

బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్‌వై నాయకులు చేరిక



కండువా కప్పుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట : హుజురాబాద్ నియోజకవర్గంలో 40ఏండ్ల తర్వాత కాంగ్రెస్ జెండాను ఎగురవేయబోతున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక వినాయక గార్డెన్‌లో బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్‌వై నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపెల్లి నాగరాజు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రణవ్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'నేను పక్కా లోకల్.. మాది సింగాపురం.. రాజేశ్వరరావు మనవడిని మీ మనిషిని, మీతోనే ఉంటా, మీకోసమే పనిచేస్తా' అని అన్నారు. అభివృద్ధిలో హుజురాబాద్‌ను నెంబర్‌వన్‌గా నిలుపుతానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పార్టీ మారితే ప్రభుత్వ పథకాలు అందవని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు నచ్చిన పార్టీలో ఉండవచ్చని, ఓడిపోతామనే భయంతో బెదిరించడం సరికాదని అన్నారు. యువత ఒక సైనికుడిలా ఈ నెల రోజులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. భయపెడితే ఎవరు భయపడవద్దని హుజురాబాద్‌లో గెలవడమే కాకుండా, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, ఎన్నికల పరిశీలకులు నాగమధు యాదవ్ మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ మాయమాటలు చెప్పి మోసం చేసిందని విమర్శించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పీజీలు చేసిన యువకులు ఉద్యోగాలు రాక నోటిఫికేషన్లు లేక రోడ్లపై చిరువ్యాపారాలు చేసుకునే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, మొలుగూరి సదయ్య, రేణుక శివకుమార్, కసుబోసుల వెంకన్న, ఎండి ఇమ్రాన్, సలీం, ఎండి సజ్జు ఉన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



మాట్లాడుతున్న డీపీఓ వీరబుచ్చయ్య

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్లకు, కారోబార్లలకు సానిటేషన్, పన్నుల వసూలు వంటి వాటిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య హాజరై మాట్లాడారు. అన్ని గ్రామాల్లో 100శాతం ఇంటి పన్నులు, పెండింగ్ బకాయిలు వారం రోజుల్లో వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చెత్త సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీ పూర్తి స్థాయిలో చేయాలని చెప్పారు. దుకాణాల ఆన్‌లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ అనుమతి ఉండేలా చూడాలని, అనుమతి పొందని దుకాణాలకు నోటీసులు జారీ చేయాలనీ తెలిపారు. ఇంటిపన్ను బకాయిలు ఉన్న వారికి డిమాండ్ నోటీసులు జారీ చేయాలన్నారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి లత, ఎంపీఓలు కిరణ్ కుమార్, నర్సింహారెడ్డి, కోఆర్డినేటర్ రమేష్, ఫెసిలిటర్ వెంకటేష్ పాల్గొన్నారు.

కుల వృత్తులకు చేయూతనిచ్చింది సీఎం కేసీఆర్

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల





నవతెలంగాణ - కొత్తపల్లి

కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం, మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కుల వృత్తులకు చేయూతనిచ్చింది సీఎం కేసీఆర్ అని అన్నారు. ముదిరాజుల కోసం చేప పిల్లల పంపిణీ చేసి విదేశాలకు ఎగుమతి చేసేలా పరిస్థితి కల్పించారని అన్నారు. కరెంటు లేక అన్నదాతలు పంటలు ఎండిపోయే పరిస్థితి నుంచి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. నన్ను నమ్మి మూడు సార్లు గెలిపించిన కరీంనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. తెలంగాణ వచ్చాక పల్లెల రూపురేఖలు మార్చి అభివృద్ధి చేశాం అని తెలిపారు. అత్తగారింటికి వెళ్లి వచ్చినట్టే జైలుకు పోయే వ్యక్తికి కాంగ్రెస్ దిక్కు లేక టికెట్ ఇస్తోందన్నారు. ఒక్క ఓటు వేసి తప్పు జరిగిందని వెనక్కి తీసుకోలేము, కర్నాటకలో అదే బాధపడుతున్నారు అని చెప్పారు. విజ్ఞులైన మీరు తప్పు చేయకుండా ఓటు బీఆర్ఎస్‌కు వేసి పచ్చని తెలంగాణ అభివృద్ధి కొనసాగేలా మా చేతులు బలోపేతం చేయండి అని కోరారు. సర్వేలు అన్ని బీఆర్ఎస్ అనే చెబుతున్నాయి అని తెలిపారు. ఏకగ్రీవంగా నాకు తీర్మానం చేసిందుకు మీకు జీవితాంతం రుణపడి ఉంటా అన్నారు. ముదిరాజ్ సంఘం, మున్నూరుకాపు సంఘం నాయకులు రానున్న ఎన్నికల్లో గంగుల కమలాకర్‌కి తమ సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. అనంతరం పలువురు యువకులు బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, రూరల్ ఎంపీపీ లక్ష్మయ్య, సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీలు శ్రీనివాస్, వినయ్, సొసైటీ డైరెక్టర్ సాయిల్ల మహేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రవీందర్, లచ్చయ్య, మల్లేశం, రాజు, కొమరయ్య, మున్నూరుకాపు నాయకులు భద్రయ్య, తోట సత్యనారాయణ, మామిడి ఆదిరెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో

కొత్తపల్లిలోని కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రం రాక ముందు తెలంగాణ పరిస్థితి ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. నగరానికి కూతవేటు దూరంలోనే ఉన్న కొత్తపల్లిని అభివృద్ధి చేయాలని ఎవరికి మనసు రాలేదు..ఇప్పుడు కొత్తపల్లి ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేశాం అని తెలిపారు. అనంతరం 25 కుల సంఘాలు గంగుల కమలాకర్‌కి రానున్న ఎన్నికల్లో మద్ధతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ జమీలోద్దిన్, నాయకులు వాసాల రమేష్, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తరింపచేయాలి

- మల్లాపూర్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం
- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హనుమండ్ల రాజారెడ్డి

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరింప చేయాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హనుమన్ల రాజారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్‌లో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్లాపూర్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ఇప్పటికే ఏడేళ్ల



మాట్లాడుతున్న గవర్నర్

నుంచి సుమారు 30కి పైగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించి, 1500 మందికిపైగా రోగులకు కంటి శాస్త్ర చికిత్సలను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే బాడీ ఫ్రీజర్లు, వైకుంఠ రథం, రోగుల సౌకర్యార్థం ఆధునిక బెడ్, తదితర సేవ సౌకర్యాలను ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, కార్యదర్శి తోట రాజరెడ్డి, కోశాధికారి ఇర్రి జయపాల్ రెడ్డి, రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. ఇక్కడ డి సిఎస్ రమణారెడ్డి, అదనపు కార్యదర్శి నారాయణ రావు, జిఎల్‌టి కోఆర్డినేటర్ వడ్డేపల్లి శ్రీనివాసన్, పర్మినెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గుంటుక చంద్రప్రకాష్, జోనల్ చైర్మన్ గంగుల మురళి, మాజీ అధ్యక్షులు దేవ మల్లయ్య, సాదుల వెంకటస్వామి, సభ్యులు మార్గం రాజేశ్వర్, మహమ్మద్ రఫీ, క్యాతం సురేష్ రెడ్డి, పుప్పాల మహేష్, ముత్యాల రమేష్, కనుక నరేష్, తిప్పర్తి రామ కిషన్, మోర సతీష్, తోకల రాజు, బెజ్జారపు ధనుష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడి ప్రొజెక్టర్ అందిస్తున్న అధ్యాపకుడు వెంకటేష్

కళాశాలకు ఎల్ఈడి ప్రొజెక్టర్ అందించిన అధ్యాపకుడు

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర ఉపన్యాసకుడిగా విధులు నిర్వహిస్తున్న గోవిందుల వెంకటేశ్ తన కూతురి పుట్టినరోజున సందర్భంగా రూ.15వేల ఎల్ఈడీ ప్రొజెక్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యా పకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - కొడిమ్యాల

మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనార్సింగారావు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు డైరెక్టర్లు, రైతువిభాగం అధ్యక్షుడు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు యూనియన్ నాయకుల మద్దతు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన జీబు, ఆటో, టాటా మ్యాజిక్ యూనియన్‌కు చెందిన సభ్యులు బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులునేమూరి సత్యనారాయణ, జాజాల జగన్ రావు,సున్నం సత్యం, దేశెట్టి రాజిరెడ్డి, దేశెట్టి జీవన్, పెంట లింబాద్రి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



తీర్మాన కాపిని చూపెడుతున్న సభ్యులు

పెన్షనర్ల సప్లిమెంటరీ బిల్లులను క్లియర్ చేయాలి

టీపీసీఏ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రాష్ట్రంలో పెన్షనర్లకు సంబంధించిన సప్లిమెంటరీ బిల్లులు ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే క్లియర్ చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కలిసి వినతి పత్రం అందజేసినట్టు చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.. 2020 నాటి పీఆర్సీ బకాయిలు, జీపీఎఫ్‌పే మెంట్స్, ప్రభుత్వ బీమా మేచ్యూరిటీ, స్వచ్ఛంద పదవీ విరమణ గ్రాట్యుటీ, పెన్షన్ కమ్యూటేషన్, లీవ్ ఎన్కాశ్మెంట్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు వంటివి చాలా కాలంగా పెండింగ్‌లో పేర్కొన్నారు. హరిఅశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు వి.ప్రకాష్ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ఉప్పుగళ్ల మురళీధర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ- సుల్తానాబాద్

సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ..జిల్లాలో 31 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, దళారులు, ఇతరులకు తక్కువ ధరకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీమాల, కోపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్, సుల్తానాబాద్ మార్కెట్ కార్యదర్శి హమీద్ అలీ, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాంగ్రెస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ



కండువా కప్పుతున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మంథని

రామగిరి మండలం నాగేపెల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పీటీసీ ఎల్లా రామ్మూర్తి అతని భార్య శశిరేఖ, నాగేపెల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల కుమార్, మంథని నియోజకవర్గ నాయకుడు బండ వసంతం, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనీ, పుట్టపాక గ్రామానికి చెందిన 20 మంది యువకులు, పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్, మంథని, మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యాలయం సందర్శన

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కార్యాలయాన్ని క్లబ్ జిల్లా గవర్నర్ హనుమండ్ల రాజారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం సేవ దృక్పథంతో అనేక మంచి కార్యక్రమాలు చేస్తూ జిల్లాలో మొదటి స్థాయిలో నిలవాలని ఆకాక్షించారు. అనంతరం శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి శివ శ్రీనివాస్, జడీసీ గంగుల మురళి, అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, సభ్యులు నేమురి సత్య నారాయణ, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, జక్కు దినేష్, అశోక్, ఎలేటీ చిన్నరెడ్డి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలి

నవతెలంగాణ-మంథని

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పై కత్తితో దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. మంథని ఆర్డీవో, తహసీల్దార్‌కు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంత్‌రెడ్డి, ప్రచార కమిటీ నియోజిక అధ్యక్షుడు షెగ్గెం రాజేష్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వేలుపుల గట్టయ్య, పార్టీ సీనియర్ నాయకులు, జంజర్ల శేఖర్, డైరెక్టర్ బాబా, మైనారిటీ నాయకులు ఖలీల్‌ఖాన్, ఎండినజీర్, ఇర్ఫాన్, పీకమల్లయ్య, పొయిల తిరుపతి, దితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణం 1వ వార్డు (సుగ్లాంపల్లి)కి చెందిన బీఆర్ఎస్ నాయకులు కంకణాల రమేష్, మహేందర్, చొప్పరి పోచమల్లు, దాసరి రాకేశ్, నీర్ల రాజయ్య మిట్టపల్లి శ్రీనివాస్, మనోజ్, రాకేశ్, కల్వల రోహిత్, కంకణాల రాజు, పాపని పవణ్ కళ్యాణ్ బీఆర్ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.



కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే

8వకాలనీ టాక్సి స్టాండ్ అధ్యక్షుడిగా దాసరి బాలరాజు



నవతెలంగాణ-వైటింక్లయిన్‌కాలనీ

8వ కాలనీ టాక్సి స్టాండ్ అధ్యక్షుడిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసరి బాలరాజును నియమించినట్టు టాక్సి స్టాండ్ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లా డుతూ... 8వ కాలనీ టాక్సి స్టాండ్ డ్రైవర్స్ సమస్యలపై నిరంతరం పోరాడతానని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందరికి అందే విధంగా చూస్తామని చెప్పారు.

ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కోరుట్ల

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బహుజన వర్గాల హక్కుల సాధన కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 4న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయా లని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పేట భాస్కర్ పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ.. సకలజనులు కలిసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతి పదికన అందాల్సిన సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు అందడం లేవని, రాజ్యాధికారంలో వాటా కొన్ని కులాలకు అందని ద్రాక్షలా మారిందని అన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

నవతెలంగాణ-జూలపల్లి

జూలపల్లి మండలంలోని తేలుకుంట రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై ఏఈఓ జి.కిరణ్మయి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి 57 మొక్కలు నాటుకోవాలని, మొక్క మొత్తం ధర రూ.210 ఉండగా అందులో సబ్సిడీ రూ.190 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. డ్రిపు సాదుపాయం క్రింద ఓసి, బీసీలకు గాను 90 శాతం సబ్సిడీ ఎస్సీ, ఎస్టీలకు గాను 100శాతం సబ్సిడీ కల్పిస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న ఆయిల్ ఫామ్ అధికారి

ప్రజాస్వామ్యంలో వారసత్వ రాజకీయాలకు చోటులేదు

- కార్మిక, కర్షకుల కోరిక మేరకే ఎన్నికల్లో పోటీ
- చెన్నమనేని శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ -మెట్‌పల్లి

ప్రజాస్వామ్యంలో వారసత్వ రాజకీయాలు మంచివి కావని, కోరుట్ల నియోజకవర్గ కార్మిక, కర్షక, గల్ఫ్ బాధితుల కోరిక మేరకే అసెంబ్లీ బరిలో ఉంటున్నానని చెన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో విలేకర్లతో మాట్లాడారు. చక్కెర ఫ్యాక్టరీ పున ప్రారంభించాలని 14



మాట్లాడుతున్న చెన్నమనేని శ్రీనివాసరావు

ఏండ్లుగా రైతులు పోరాటం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుండా, తాలు పేరుతో దోపిడీ చేస్తున్న అడిగే వారే లేరని వాపోయారు. పసుపు బోర్డు కోసం రైతులు ఏండ్లుగా పోరాటం చేస్తే పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, కానీ అదికూడా ఎన్నికల స్టంటుగా ఉందని ఆరరోపించారు. గల్ఫ్ కార్మికులు, రైతులు, బీడీ కార్మికుల పిలుపు మేరకు ఎన్నికల బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, గల్ఫ్ కార్మిక జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగునికి చేయూత..

నవతెలంగాణ - రామడుగు



కిరాణషాపును ప్రారంభిస్తున్న స్వచ్ఛంద సభ్యులు

దివ్యాంగుడికి స్వయం ఉపాధి నిమిత్తం కిరాణ షాపును ఏర్పాటు చేసి చేయూతనందించింది ఓ స్వచ్ఛంద సంస్థ. ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్ ఫర్ స్పందన ఉపాధ్యక్షుడు లక్ష్మీనర సింహం సారథ్యంలో, సుష్మ దీప్తి ఆర్థిక సహకారంతో లక్షా 30వేల రూపాయల వ్యయంతో రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన పాతుగంటి చంద్రశేఖర్‌కు స్వయం ఉపాధి కోసం కిరాణా షాపును ఏర్పాటు చేశారు. ఈ షాపును రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు, సంస్థ ప్రతినిధి గజ్జల అశోక్ చేతుల మీదగా బుధ వారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నవీన్ కుమార్, అనిల్ కుమార్, మహేష్, ప్రణయ్, రాజ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలోని గుండ్లపల్లి ఫంక్షన్ హాల్‌లో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య ఆధ్వర్యంలో మాన కొండూర్ నియోజకవర్గ స్థాయి పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో పద్మశాలీల భవిష్యత్తు కార్యాచరణపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో జక్కని సంజయ్ కుమార్, వోడ్నాల రవీందర్, బూర శ్రీనివాస్, వొడ్నాల తిరుపతి, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద మరి పెల్లి గూడెం గ్రామానికి చెందిన ముంజ యుగంధర్ అనే వ్యక్తి వద్ద 6.3 లీటర్ల మద్యం బాటిళ్లను, బైకును బుధవారం స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ ఎండి అక్బర్ హుస్సేన్ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.32వేలు ఉంటుందని చెప్పారు. ఎన్నికల నిబంధనలను ఉల్లం ఘిస్తూ మద్యం అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు రమాదేవి, కబీర్దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుల్ విశ్వజ్ఞ, పెద్దన్న, శైలజ, పద్మావతి ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండలం లోని జగ్గయ్యపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కోరారు. అలాగే మాచినపల్లి, పెద్దపల్లి గ్రామాలలో కూడా సభ ఉంటుందని చెప్పారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరవుతారని తెలిపారు. ఆయనవెంట కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, సర్పంచులు వెంకటరెడ్డి, పద్మసమ్మిరావు, వసంతరామస్వామి, శైలజరాజారం, సుభద్రభద్రయ్య పాల్గొన్నారు.



బీఎస్పీలో భారీగా చేరికలు



కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న నిషాని రామచంద్రం

నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి వెంకన్నగౌడ్, బీఎస్పీ మానకొండూర్ అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రజలు భారీగా బీఎస్పీలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేదునూరు పవర్ ప్లాంట్ కోసం సేకరించిన భూమిలో పవర్ ప్లాంట్ కట్టనపుడు ఆ భూమి తిరిగి రైతులకు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పవర్ ప్లాంట్ భూమిని తిరిగి రైతులకు అప్పగిస్తామని చెప్పారు. 9 ఏండ్ల నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని, 5 ఏండ్ల నుండి ఒక్క పెన్షన్ ఇవ్వని తిమ్మాపూర్ మండలంలో భూమి లేని వారికి భూమి పంచని ఎమ్మెల్యే బాలకిషన్‌ను ఓడించి తనను గెలిపించానలి కోరారు. నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసి ఫామ్ హౌస్, వంద ఎకరాల భూమి, కోళ్ల ఫామ్ కట్టుకున్నాడని ఆరోపించారు. తాను ప్రజల సేవకుడిని అని.. ప్రజలే డబ్బులు ఇవ్వాలని కోరగా స్పందించిన ప్రజలు ప్రతి ఒక్కరు ఒక నోటు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏగోళ్ళ వెంకన్నగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాతంగి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, మండల అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, ఒద్దిరాల అభిలాష్, కవ్వంపెల్లి సంపత్, ఎలాగందుల సదానందం, కనకం రఘు పాల్గొన్నారు.

రామడుగులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రచారం



కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలువురు నాయకులు

నవతెలంగాణ - రామడుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో గడపగడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ మద్దత్తు ఇవ్వాలని కోరుతు ఓట్లను అభ్యర్థించాడు. కొరటపల్లి, లక్ష్మీపూర్, రామడుగు మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, పులి ఆంజనేయులు, కొల రమేష్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్, ఎల్లయ్య, కాడే శంకర్, నర్సింగం, రాములుగౌడ్, కట్ల శంకర్, మహ్మద్ ఆసిఫ్ పాల్గొన్నారు.

సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు

నవతెలంగాణ - చొప్పదండి

బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతును తెలుపుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఎమ్మెల్యే కాకముందు తమ ట్రస్మా సోదరుడని గుర్తుచేశారు. 30 వసంతాలు విద్యారంగంలో సుదీర్ఘ సేవలను అందించి, ఎమ్మెల్యేగా రవిశంకర్ చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. మళ్లీ చొప్పదండి ఎమ్మెల్యేగా రవి శంకర్ ను గెలిపించుకునే బాధ్యత మన



మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

ట్రస్మా పైన ఉందన్నారు. కెప్టెన్ మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినపల్లి, మల్యాల, కొడిమ్యాల తదితర మండలాల ట్రస్మా బాధ్యులు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి రాజీనామా

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం తన రాజీనామా పత్రాన్ని సీఎం కేసీఆర్‌కు పంపించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018లో కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి అంకితభావంతో పనిచేశానని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తల అభిప్రాయానికి వ్యతిరేకంగా పాడి కౌశిక్‌రెడ్డికి టికెట్ కేటాయించినందుకు నిరసనగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- మల్యాల

మల్యాల మండలంలోని రామన్నపేట్ సెర్ప్(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీవో నరేష్, డీఎస్‌వో వెంకటేశ్వరావు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీఎస్ రాకేష్, డీటీసీఎస్ జగిత్యాల వరప్రసాద్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఏపీఎం రాజయ్య, సెంటర్ ఇన్‌చార్జి గంగరాజం, సీసీ కృష్ణామోహన్, వీవోఏ పుష్పలత పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి బీరువా అందజేత

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్‌గౌడ్ ఏడు వేల రూపాయల విలువ చేసే బీరువాను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవిగౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, గిరవేన బుచ్చయ్య, అంగన్వాడీ టీచర్లు రామగిరి రమాదేవి, కొత్తగట్టు వసంత పాల్గొన్నారు.

కలెక్టర్, సీపీను కలిసిన డీటీసీ

నవతెలంగాణ - తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పమేలా సత్పతి, పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, టీడీఓ నాగలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో ప్రజాప్రతినిధులు, బీజేపీ నేతల చేరిక

నవతెలంగాణ - గంగాధర

గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ ఎంపీటీసీ, సర్పంచ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ గంగాధర భాగ్యమ్మ, లక్ష్మీదేవిపల్లి గ్రామ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పొన్నం విజయపర్శరాం, నాయకులు తాళ్ళ రవి, గంగాధర రాజయ్య తోపాటు పలువురు ఆయా పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గునుకొండ బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకుడు పంజాల ఆంజనేయులు పాల్గొన్నారు.



అఫిడవిట్‌లో ప్రతికాలం తప్పనిసరిగా నింపాలి

• కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం, అఫిడవిట్ లో ప్రతి కాలం తప్పనిసరిగా నింపి సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం రామగుండంలోని ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జే. అరుణశ్రీ తో కలిసి పరిశీలించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నామినేషన్ల ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థులు సరైన డాక్యుమెంట్లతో సకాలంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలని అన్నారు. అభ్యర్థులు నామినేషన్ కి వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సమయంలో అభ్యర్థులకు సహాయం చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని, నామినేషన్ పత్రాలు పరిశీలించి, సమర్పించాల్సిన పెండింగ్ డాక్యుమెంట్లు ఏదైనా ఉంటే వివరాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఎన్టీపీసీలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ఉన్నతి కార్యక్రమాన్ని పాఠశాలలో కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

హ్యాట్రిక్ దిశగా దాసరి..

• ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న దాసరి సతీమణి...
• దాసరి పుష్పలత కు పూసాల లో మహిళల బ్రహ్మరథం.....



మహిళలతో దాసరి పుష్పలత, ర్యాలీగా వెళ్తున్న నాయకులు

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
అధికార గులాబీ పార్టీ రోజురోజుకు ఇంటింటా ప్రచారం ఉధృతం చేసింది. గులాబీ పార్టీకి ప్రజలను అనుకూలంగా మార్చుకోవడానికి, అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కారు వైపు మళ్లిస్తు న్నారు. దీంతో మహిళల నుండి స్పందన లభిస్తుంది. ఈ మేరకు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధిలో తనకు తానే సాటి అని నిరూపించిన అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డిని మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కారు గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత ప్రజలను కోరారు. ఈ మేరకు బుధవారం మున్సి పల్ కేంద్రంలోని పూసల శివాల యంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధిక మెజార్టీ తో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 13వ వార్డులో కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, కిరణ్ దంపతులతో ఇంటింటా తిరుగుతూ ప్రతి మహిళకు బొట్టు పెడుతూ, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం దాసరి పుష్పలత మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కే దక్కిందని, సీఎం కేసీఆర్ పాలనలో గణనీ యంగా గ్రామాలు అభివృద్ధి చెందాయని, మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని మూడోసారి హ్యాట్రిక్ దిశగా కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ లు పారుపల్లి జ్ఞానేశ్వరి గణపతి,అనమాల అరుణ బాబురావు, పసిడ్ల మమత సంపత్ , కూకట్ల గోపి,గొట్టం మహేష్ లక్ష్మి,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి రఫిక్,యూత్ అధ్యక్షుడు వహీద్,యూత్ నాయకుడు కనవేని సతీష్, పెగడ పరుశ రాములు,అడేపు అంబదాస్, వేయికండ్ల నరేందర్ లతో బిఆర్ఎస్ శ్రేణులు రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆశాలు,రవీందర్, వేగోళం రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణలోని ప్రతి కులానికి
తగిన గౌరవం అందిస్తున్న సీఎం కేసీఆర్

• రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కులానికి తగిన గౌరవం అందిస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఆర్యవైశ్య భవన్‌లో నూతన అర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి కులానికి సమచితం స్థానం కల్పిస్తున్నారన్నారు. కులాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. రామగుండం నియోజకవర్గంలోని ఆర్యవైశ్యలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌజింగ్ చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, కుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

రామగుండంలో రెండవ సారి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయం ఖాయం
రామగుండం నియోజకవర్గంలో రెండవ సారి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయం సాధించడం తధ్యమని రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహిద్ పాషా అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ ఆల్ మెకానిక్ సొసైటీ రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌కే మా మద్దతు అంటూ ప్రకటిస్తూ తీర్మాణం చేసారు. ఈ సందర్భంగా జహిద్ పాషా మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత ఎమ్మెల్యే చందర్‌దన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చి దశాబ్దాల రామగుండం ప్రజల కళ అయిన మెడికల్ కళాశాలను ఇక్కడ ప్రారంభించారన్నారు. కెసిఆర్ మూడవ సారి సిఎంగా, కోరుకంటి చందర్ రామగుండం నియోజకవర్గంలో రెండవ సారి విజయం సాధించండ ఖాయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై కళాజాత ప్రదర్శన



ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

నవతెలంగాణ-గోదావరిఖని:
ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ ఆధ్వర్యంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులచే స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటు హక్కు సద్వినియోగం పై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా బుధవారం రామగుండం మజీద్ కార్నర్, రామగుండం రైల్వే స్టేషన్, అన్నపూర్ణ కాలనీ, దుర్గయ్య పల్లె స్కూల్ వద్ద ఓటు హక్కు అవగాహన పైన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ఆట, పాట నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి, మెప్మా పీడీ డైరెక్టర్ రజని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈదునూరి పద్మ, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, జిన్నా రమాదేవి, బుర్ర శంకర్ గౌడ్, సానగొండ రవీందర్, మంథని వెంకట స్వామి, జక్కుల స్వప్న, మంథని స్పందన, జేన్నే శ్వేత, ఉప్పు స్పందన, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో ఎస్ఎల్‌సీ లీడ్ కార్యక్రమం



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డైరెక్టర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థలో ఎస్ఎలోసి లీడ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, వారి యొక్క సజనాత్మకతను బయటికి తీసి,కొన్ని ప్రయోగాత్మకతమైన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ బందమును, విద్యార్థులను అభినందించి కార్యక్రమానికి ముగించారు. కార్యక్రమంలో లీడ్ అధికారులు అనిల్ కుమార్, ఐశ్వర్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన సందర్భంగా టీడీపీ రామగుండంశాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధ వారం టపాసులు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ రామ గుండం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు విడుదల జగన్ ప్రభుత్వానికి చెంప దెబ్బని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగేపు రాజు, సల్ల రవీందర్, హనుమ రాజమల్లు, గుండ బోయిన ఓదెలు, ఇరికిల్ల కనకయ్య, నరెడ్డి స్వరాజ్యం, బరికెల కళావతి, రొడ్డ బానమ్మ, కూసి నర్మద తదితరులున్నారు.

రామగుండం ప్రాంతానికి మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
ఓపెన్ కాస్ట్ ఏర్పాటు వలన ప్రజలు రోగాల పాలవుతున్నారని, రామగుండంలో మెడికల్ ఎమర్జెన్సీ పెట్టాల్సి ఉందని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ పాతపెల్లి లక్ష్మి ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతా నికి స్థానిక శాసన సభ్యుడు ఓపెన్ కాస్ట్ మైన్ తీసుకవచ్చి బొందల గడ్డగా చేశాడని అన్నా రు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్క రూపాయి కూడా తీసుక రాలేదు అని ఆరో పించారు. పాతపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లోకల్ అని, ఆయన సొంత ఊరు మద్దిర్యాలని అన్నారు. నేను నాన్ లోకల్.. నువ్వు కూడా నాన్ లోకల్ అని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు. చేతి గుర్తుకు ఓటు వేసి రాజ్ ఠాకూర్ గారిని గెలిపించాలని కోరారు. రాజ్‌ఠాకూర్ సమక్షంలో 100 మంది కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, భారీ సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - చొప్పదండి
మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట, రుక్మాపూర్ గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సింగిల్‌విండో సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి దూస మోహన్, కళ్లెం మహిపాల్ రెడ్డి, బడుగు రాజు పాల్గొన్నారు.

సంచలనం కోసమే
దుబ్బాక అభ్యర్థిపై దాడి

- ఎంపీపై హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్ట్
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఎస్.శ్వేత
- ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న కేసు విచారణ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్నానికి పాల్పడినట్టు దుబ్బాక అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితుడు రాజు చెప్పినట్టు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలోని సూరంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన ఘటం రాజు(40) కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడని తెలిపారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ కేసును అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని, ప్రత్యక్ష, పరోక్ష సాక్షులను విచారించి.. సాంకేతిక నైపుణ్యంతో ఆధారాలు సేకరించామన్నారు. నిందితుడు ఘటం రాజు విలేకరి అని చెప్పుకుంటూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ జల్సాలు చేసే వాడన్నారు. అతనిపై ఎక్కడా కేసు నమోదు కాలేదన్నారు. ఈ క్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని చంపాలనే ఉద్దేశంతోనే దుబ్బాక మార్కెట్‌లో కత్తి కొనుగోలు చేసి హత్యకు యత్నించినట్టు తెలిపారు. హత్యకు యత్నించిన ప్రదేశంలో నిందితుడిని అక్కడున్న ప్రజలు కొట్టి గాయపరిచారని తెలిపారు. రాజును అదుపులోకి తీసుకొని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించామన్నారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన అనంతరం నిందితుడు రాజును తొగుట సీఐ కమలాకర్ బుధవారం అదుపులోకి తీసుకొని విచారించగా.. సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్న చేశానని నేరాన్ని ఒప్పుకున్నట్టు సీపీ తెలిపారు. నిందితుడు నేరం చేయడానికి గల ఇతర కారణాలు ఉన్నాయా.. నిందితుడికి ఈ నేరం చేసేందుకు ఎవరైనా సహకరించారా.. ఎవరైనా ప్రోత్సహించారా.. అన్న కోణాల్లోనూ విచారణ కొనసాగుతుందని సీపీ శ్వేత తెలిపారు.

మాన్యావర్ బ్రాండ్ అంబాసీడర్‌గా రామ్ చరణ్



న్యూఢిల్లీ : ప్రముఖ ప్రీమియం వస్త్ర ఉత్పత్తుల బ్రాండ్ మాన్యావర్ తన నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా నటుడు రామ్ చరణ్‌ను నియమించుకుంది. ఇది పెళ్లిళ్లు, పండుగల సీజన్‌లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు దోహదం చేయనుందని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఐశ్వర్యారాయ్ బచ్చన్ ఐఎండీబీలోఅత్యధిక రేటింగ్ పొందిన చిత్రాలు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఐశ్వర్యారాయ్ బచ్చన్ 1997లో మణిరత్నం దర్శకత్వంవహించిన ఇరువర్ చిత్రంతోతన నట ప్రస్థానాన్ని ప్రారంభించింది, అక్కడఆమె మోహన్ లాల్ మరియు ప్రకాష్ రాజ్ లతోకలిసి నటించింది. కొన్నేళ్లుగాజోధా అక్బర్, గురు, ది మిస్ట్రెస్ ఆఫ్ స్పైసెస్వంటి చిత్రాల్లోఆమె నటనకుప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కూడా లభించాయి. ఇటీవలపొన్నియిన్ సెల్వన్: 2 అనే పౌరాణికచిత్రంలో విక్రమ్, కార్తీలతో కలిసినటించింది ఐశ్వర్య.

1. ఇరువర్- 8.4, 2. గురు - 7.7 , 3. రెయిన్కోట్ - 7.7, 4. పొన్నియిన్ సెల్వన్: మొదటి భాగం - 7.6 , 5. కందుకొండయన్ కందుకొండయన్- 7.6 , 6. దేవదాస్ - 7.5 , 7. జోధా అక్బర్- 7.5 , 8. గుజారిష్ - 7.4 , 9. ఖాకీ - 7.4 ,10. హమ్ దిల్ దే చుకే సనమ్ - 7.4

హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వెళ్తున్న మంత్రి కేటీఆర్ వాహనం తనిఖీ



నవతెలంగాణ - తూప్రాన్ రూరల్ / మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బుధవారం మంత్రి కేటీఆర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో చెక్‌పోస్ట్‌లో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. కేటీఆర్ తన వాహన తనిఖీకి పూర్తిగా సహకరించారని పోలీసులు తెలిపారు. తనిఖీ అనంతరం కేటీఆర్ కామారెడ్డి బయలుదేరారు.

ఫ్లిప్ కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవం

నవతెలంగాణ : ఫ్లిప్ కార్డ్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్లో ఫ్లిప్ కార్డ్ హెూల్ సేల్ యాప్ లో అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు స్తానిక ఎయిర్ బైపాస్ రోడ్ లో ఉన్న సంస్థ కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బోలో ఫైదే కి బోలి అనే ట్యాగ్ లైన్ తమ ట్యాగ్ లైను అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్లో అతిపెద్ద డీల్లను అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్లు ప్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్లు సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను అవకాశం ఉంటుందన్నారు. ఆన్లైన్ ఛానెల్లో పండుగ స్పెషల్ డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, మరిన్నింటి వంటి ఆకర్షణీయమైన ఆఫర్ల ద్వారా వివిధ ప్రయోజనాలను పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలి

భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలి

- ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలని, పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలని, భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలని సీఐటియూ జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, టీఎన్‌టీయూసీ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాలు తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనాకు మద్దతుగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా భూభాగం మీద, ప్రజల మీద ఇజ్రాయిల్ తీవ్రమైన దాడులు చేస్తున్నదన్నారు.

ఎక్కడ చూసినా శవాల గుట్టలు, పసిపిల్లల ఆర్తనాదాలతో గాజా ప్రాంతమంతా రోదనగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 75 ఏండ్లుగా పాలస్తీనా భూభాగాన్ని అక్రమించుకుంటూ ఈ యుద్ధం ద్వారా ప్రపంచ పటం నుంచి పాలస్తీనా ఉనికి లేకుండా చేయాలని, పాలస్తీనా ప్రజలందరిని శరణార్థులుగా మార్చేసి ఆ భూభాగాన్ని అక్రమించాలని, ఒక సామ్రాజ్యవాద అధిపత్య కుట్రతో యుద్ధం కొనసాగుతున్నదన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ మాట్లాడుతూ.. అమెరికా ఒక్కటే ఇజ్రాయిల్‌కు అండగా నిలబడిందన్నారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం గత సంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఇది మన దేశానికి ప్రమాదకరమని, ప్రపంచ శాంతికి నష్టం కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయిల్‌లోని గాజా ప్రాంతాన్ని వదిలిపెట్టాలని, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అంగీకరించాలని కోరారు.

కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, టీఎన్‌టీ యూసీ అధ్యక్షులు యంకె బోస్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, సీఐటీయూ నాయకులు వంగూరి రాములు, బి మధు, కూరపాటి రమేష్, శ్రీకాంత్, ఈశ్వర్ రావు, వెంకటేష్, కుమార్, మహేందర్, మూడ్ శోభన్ (తెలంగాణ రైతు సంఘం), అరుణజ్యోతి, అశాలత, విమల(ఐద్వా), యం ధర్మానాయక్ (గిరిజన సంఘం) కోట రమేష్, జావెద్ (డివైఎఫ్ఐ), టి. నాగరాజు, అశోక్ రెడ్డి, లెనిన్ (ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు చెక్‌పెట్టేలా..!

- సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన ఈసీ
- ఈ యాప్‌తో ఫోటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు
- వెంటనే పరిశీలించనున్న ఈసీ.. గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు
- గూగుల్ ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్ డౌన్‌లోడ్..

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకు ఎలక్షన్ కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఈ యాప్‌ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ-విజిల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఫోటోలు, ఆడియో, వీడియోల ఆధారంగా నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. మీ పేరు, జిల్లా, పిన్‌కోడ్ వంటి వివరాలు ఎంటర్ చేయమంటుంది. అనంతరం ఫొటో, ఆడియో, వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లొకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రొసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది. సీ-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు.

cVIGIL

వంద నిమిషాల్లోనే..

ఎక్కడైతే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా మద్యం, డబ్బు, ఇతర సామాగ్రి పంపిణీ చేస్తూ.. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తారో దానికి సంబంధించిన ఫొటో, ఆడియో, వీడియో గానీ తీసి.. దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందులో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎలక్షన్ కమిషన్ వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు ఉపక్రమిస్తుంది. సీ-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది. అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు. కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే జీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుచేయాలి. ఇది సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదని అధికారులు చెబుతున్నారు. ఇంగ్లీష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. గ్రేటర్‌లోని ప్రజలు సీ-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ యాప్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సీ విజిల్ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకునేలా, ప్రలోభాలపై ఫిర్యాదుచేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు.

వికలాంగుల కోసం.. సాక్ష్యం యాప్

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వికలాంగుల కోసం సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేశారు. ఈ యాప్ ద్వారా వివిధ రకాలైన సేవలు పొందుటకు అవకాశం కల్పించారు. ఈ యాప్ ద్వారా వికలాంగులకు కొత్త ఓటర్ నమోదు, ఓటర్ బదిలీ, తప్పుల సవరణ, తీసివేత, ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. అలాగే వీల్ చైర్ కోసం అభ్యర్థన పెట్టుకోవచ్చు. వికలాంగులను ఓటర్ కేంద్రం వరకు తీసుకెళ్లి.. తిరిగి పంపుటకు అభ్యర్థనతో పాటు సహాయకులకు అభ్యర్థన చేసుకునే వీలుంది. ఎలక్ట్రోల్ రోల్ నందు పేరుని గుర్తించడం, పోలింగ్ కేంద్రం ఎక్కడ అనేది తెలుసుకోవడం మొదలైన సేవలు ఈ యాప్ ద్వారా అందిస్తారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటితో పాటు మరో నాలుగు యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.

చంద్రబాబుకు ఘనస్వాగతం

టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

- మాజీ సీఎంను పరీక్షించిన ఏఐజీ దాక్టర్ల బృందం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన బాబు, బుధవారం తెల్లవారుఝామున ఉండవల్లి నివాసానికి వెళ్లారు. అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయం చేరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయానికి భారీగా ఆపార్టీ శ్రేణులు, అభిమానాలు, ఐటీ ఉద్యోగులు జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నివాసం వరకు ర్యాలీగా వెళ్లారు. కోర్టు షరుతుల నేపథ్యంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడకుండానే కారులో నుంచి ప్రజలకు నమస్కరించి ముందుకుసాగారు. వందలాది అభిమానులు, కార్లు, బైక్‌లపై చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరిస్తూ బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వచ్చారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఐజీ డాక్టర్ల బృందం చంద్రబాబు నివాసానికి వెళ్లి అతనిని కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం పది గంటలకు చంద్రబాబు ఏఐజీ ఆస్పత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్యపరీక్షలు చేయనున్నారు. 52 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉన్న ఆయన మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. అలాగే ఏఐజీ ఆస్పత్రిలో పరీక్షలు, ఇతరాలు అయిన తర్వాత సాయంత్రం ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం మరుసటి రోజు శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి చంద్రబాబుకు వైద్యపరీక్షలు చేసే అవకాశముంది. రెండోరోజు కూడా బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచుకున్నారు. ఫ్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని బాబుకు జేజేలు పలికారు. ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర నాయకులు ఇందులో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం

కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారు : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం సీఎం కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరును ఎండబెట్టిందని, అప్పులున్న రైతుల ఇంటి తలుపులు పీక్కొని వచ్చిందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రూ.72,815 కోట్ల రైతులకు జమ చేసిన ప్రపంచంలోనే ఏకైక ప్రభుత్వమని తెలిపారు. రైతు బీమా ద్వారా 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ.5,566 కోట్ల బీమా పరిహారం అందేలా చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా తెలంగాణ తరహా పథకాలు లేవని తెలిపారు. ధాన్యం సేకరణలో, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో, రుణమాఫీ, నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టడంలో దేశానికే ఆదర్శంగా నిలిచామని చెప్పారు.

అభ్యాసనా సామర్థ్యాలు పెంచేలా గుణాత్మక విద్యను బోధించాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి

నవతెలంగాణ-ఆర్మూర్

అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించేలా గుణాత్మక విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. తన తల్లిదండ్రులు చిట్ల ప్రమీల - జీవన్ రాజ్ పేరిట నెలకొల్పిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వీయ పర్యవేక్షణలో బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని పెర్కిట్‌లో విద్యా స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. మండలం పరిధిలోని 21 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు, ఆంగ్ల మాధ్యమంలో గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు బోధించే 140 మంది ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాల పెంపుపై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎస్.సి.ఈ.ఆర్.టీ) నిపుణులతో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. తాము బోధించే సబ్జెక్టులను ఇంగ్లీషు భాషలో విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో, వారి సామర్థ్యాలను పెంపొందించేలా ఎలా బోధించాలి అనే అంశాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్లు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ, మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నప్పటికీ విద్యార్థుల్లో ప్రస్తుత పోటీ ప్రపంచ స్థాయికి తగినట్టుగా ప్రతిభ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గుణాత్మక విద్యా బోధన, అభ్యాసనా సామర్థ్యాల పెంపుతో పరిస్థితిలో మార్పు వస్తుందని, కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన అనేక సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గుణాత్మక విద్య పాఠశాల స్థాయిలో సాధించాలంటే ఆయా విషయాల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలు ఖచ్చితంగా తరగతి గది ద్వారా మాత్రమే సాధించవలసి ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో 90 శాతానికి పైగా మార్కులు సాధిస్తున్న అనేక మంది విద్యార్థులు పై చదువులకు సంబంధించిన ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో మాత్రం ప్రవేశ అర్హత పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఏటా సుమారు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తుండగా, వారిలో అతికష్టంగా లక్ష మందికి మాత్రమే కొలువులు లభిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పేద, దిగువ, మధ్య తరగతికి చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యా బోధన జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బట్టీ పట్టే విధానం దూరమై, ప్రాథమిక స్థాయి నుండే అభ్యాసన ఫలితాలు, సామర్థ్యాల పెంపు దిశగా కృషి జరగాలన్నారు. ఎస్.సి.ఈ.ఆర్.టీ ఈ దిశగా ప్రయత్నాలు చేస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. తాను చదువుకున్న ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల గురించి, ఇక్కడి విద్యార్థుల బాగోగుల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పడే తపన అనన్య సామాన్యమైనది కొనియాడారు. తీరిక లేని కీలకమైన విధుల్లో కొనసాగుతున్నప్పటికీ విద్యా స్ఫూర్తి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రఘురాజ్, డీపీఓ జయసుధ, ఎస్‌సీఈఆర్‌టీ రిసోర్స్ పర్సన్లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రాజేందర్ కుమార్, ట్రస్ట్ కార్యదర్శి ఎన్.నర్సింలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీసీలకు 20 టికెట్లు మాత్రమే ఇచ్చి న్యాయమెలా చేస్తారు?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ 20 మంది బీసీలకు టిక్కెట్లిస్తే 40 మంది రెడ్లకు ఇచ్చిందనీ, అలాంటి పార్టీతో బీసీలకు న్యాయమెలా దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వి.హనుమంతరావు సొంత నియోజకవర్గంలో ముగ్గురు బీసీలు టికెట్లడిగితే ఇవ్వకుండా ఖైరతాబాద్ నుంచి రోహిన్ రెడ్డిని తెచ్చి నిలబెట్టారని విమర్శించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, ఎర్ర శేఖర్, ఆదిలాబాద్ సుజాత, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ లాంటి అనేక మంది బీసీ నేతలకు టికెట్స్ ఎగ్గొట్టి రెడ్డిలకు అమ్మనుకున్నారని ఆరోపించారు. సర్వేలు చేస్తున్నామనీ, ఆ సర్వేల్లో గెలిచిన వారికే టికెట్లు ఇస్తామనీ, పారాచూట్లకు టికెట్లు లేవని స్పష్టం చేసి, 40 టికెట్లను అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో నియంత పాలన నడుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్‌తో బీసీలకు న్యాయం జరగడమనేది ఒక కల అని ఎద్దేవా చేశారు.

కార్ కేర్ స్టూడియో ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్: వినియోగదారులకు చేరువలో టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా వెంకటేశ్వర వేక్స్ మైకార్తో జత కట్టినట్లు వాకా కార్ కేర్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వురవంగర సాజన్ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. టర్టిల్ వేక్స్ ఇంక్ అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్ కేర్ సంస్థ శ్రీవెంకటేశ్వరావుతో వాక్స్ మైకార్ భాగస్వామ్యం అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళంలో మరో కో బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోను వీరనషెడ్, పెద్దపాడురోడ్ 26 లో అల్ట్రా ఆధునిక ట్యూట్లీ వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీ తో అందుబాటులో ఉందన్నారు. నిపుణులు అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూట్లీ వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. కార్ టిటైలింగ్ సర్వీస్లు, ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణిని అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రీమియం నాణ్యత గల కారు డిటైలింగ్ సర్వీస్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశంలో టైర్ టూ టైర్ త్రీ పట్టణాలలో కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్

నవతెలంగాణ-హైదరాబాద్ : ఢిల్లీలో విజయవంతంగా నిర్వహించిన తర్వాత, జపాన్ ఫౌండేషన్ ప్రముఖ సంస్థలు, ప్రభావశీలుల సమ క్షంలో వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇండియా ఆరవ ఎడిషను హైదరాబాద్, చెన్నైలకు తీసుకువస్తుంది. నాలుగు నెలల పాటు జరిగే ఈ టూరింగ్ ఫెస్టివల్ అక్టోబర్ 2023, జనవరి 2024 మధ్య 7 భారతీయ నగరాల్లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో జపాన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ కోజీ సాటో మాట్లాడుతూ, 2017లో ప్రారంభమైన జేఎఫ్ఎఫ్ ఇప్పుడు దాని ఆరవ ఎడిషన్లో ప్రవేశించటంతో పాటుగా భారతదేశ ప్రజల కోసం వార్షిక ఈవెంట్గా మారినందుఉ సతాము సంతోషిస్తున్నామ న్నారు. పివిఆర్ ఐనాక్స్ లిమిటెడ్ కో-సీఈఓ గౌతమ్ దత్తా మాట్లాడుతూ... ఇప్పుడు పివిఆర్ ఐనాక్స్ విలీన సంస్థగా, భారతదేశంలో అతిపెద్ద ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ గా, వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్ ను నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. జపాన్ ఫౌండేషన్, పివిఆర్ 2017 నుండి సుదీర్ఘ అనుబంధాన్ని పంచుకున్నాయన్నారు. అప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదన్నారు. తాము జపాన్ ఫౌండేషన్ నుండి చలన చిత్రోత్సవాల ఈ కొత్త ట్రెండ్ నుండి ప్రేరణ పొందామన్నారు.

కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గతంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ గుర్తు చేశారు. ఆ సమయంలో లక్షల మంది మైనార్టీ విద్యార్థులు చదువుకున్నారని చెప్పారు. తెలంగాణలో 936 మంది, ఏపీలో 400 మంది విద్యార్థులకు ఎంబీబీఎస్ చదువుతున్నారని చెప్పారు. దేశంలో 400 మంది మైనార్టీ డాక్టర్స్ వస్తే ఉమ్మడి ఏపీ నుంచి 1500 మంది డాక్టర్స్ చదివారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ అధికార ప్రతినిధి షమా అహ్మద్, పార్టీ నేతలు జఫ్ఫార్ జవీద్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, నిజాముద్దీన్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు హామీ ఏమైందని బీఆర్ఎస్ సర్కారును ప్రశ్నించారు. 'ఇస్లామిక కల్చరల్ సెంటర్స్, మైనార్టీలకు ఇండ్లు' ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు 55 ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు చేస్తే, ఇప్పుడు ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. త్వరలో మైనార్టీ,బీసీ డిక్లరేషన్స్ రాహుల్, ప్రియాంక గాంధీ విడుదల చేస్తారని తెలిపారు. రూ. 5000 కోట్లతో మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. తాను ఎక్కడ పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

విక్స్‌ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశానికి ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్, భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ-ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి హ్యాష్ విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈసందర్భంగా పీ అండ్ జీ ఇండియా పర్సనల్ హెల్త్ కేర్ కేటగిరీ లీడర్ సాహిల్ సేథి మాట్లాడుతూ... యువరాజ్ సింగ్ సహకారంతో తమ విక్స్ ఖోల్ ఇండియా బోల్ గీతం, ఖిచ్ ఖిచ్ రహిత స్వరంతో బిగ్గరగా, ఉల్లాసంగా ఉండేందుకు లక్షలాది మందిని ప్రేరేపించడం, ఈ క్రికెట్ సీజన్ లో తమ జట్టుకు మద్దతునివ్వడం వంటి జోషు అందించే లక్ష్యాన్ని పెట్టుకుందన్నారు. దేశంలో 6.3 కోట్ల మంది వినికిడి లోపం ఉన్న క్రికెట్ అభిమానుల కోసం ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి భారతీయ సంకేత భాషలో రూపొందించిన ఈ గీతం ప్రత్యేక వెర్షన్ ను విడుదల చేస్తున్నందుఉ స తాము సంతోషిస్తున్నామన్నారు. సైనింగ్ హ్యాండ్స్ ఇండియా వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ అలోక్ కేజ్రీవాల్ మాట్లాడుతూ... వినికిడి లోపం ఉన్న సముదాయానికి చెందిన వ్యక్తులు ఇతరులలాగే అసాధారణమైన ప్రతిభను కలిగి ఉన్నారని గుర్తించడం చాలా కీలకమన్నారు. అయినప్పటికీ, శారీరక పరిమితుల కారణంగా, వారు తరచుగా తమను, తమ స్వరాలను సమాజంలోని ప్రత్యేక సందర్భాలలో వెల్లడించకుండా, దాచి పెట్టుకుంటారన్నారు. విక్స్ అనేది మనలో చాలా మందికి ఇంటి బ్రాండ్, ఈ క్రికెట్ సీజన్లో వినికిడి లోపం ఉన్నవారు కూడా ఉత్సాహంగా పాల్గొనేందుకు వీలుగా భారతీయ సంకేత భాషలో ఈసరదా గీతాన్ని రూపొందించేందుకు విక్స్ కాఫ్ డ్రాప్స్ని సంప్రదించినందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు.

24 గంటల రిపేర్ టర్న్ ఎరౌండ్ టైమ్ ప్రకటించిన ఒప్పో ఇండియా

నవతెలంగాణ-హైదరాబాద్ : ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్, డ్రాప్ సేవతో 25,000 పిన్ కోడ్లను కవర్ చేస్తూ, భారతదేశం వ్యాప్తంగా తన పరిధిని విస్తరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సాఫ్ట్వేర్ సమస్యలు, స్కీన్, బ్యాటరీ రీప్లేస్మెంట్, స్పీకర్ డ్యామేజ్, టచ్స్కీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్ఫోన్ రిపేర్లలో 80శాతం శీఘ్ర 24 గంటల టర్న్ ఎరౌండ్ టైమ్ కు హామీ ఇచ్చేందుకు ఫైన్-ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉంది. ఈసందర్భంగా ఒప్పో ఇండియా సీఎంఓ దమ్యంత్ సింగ్ ఖనోరియా మాట్లాడుతూ... తాము చేసే ప్రతి పనిలో వినియోగదారులు ప్రధానంగా ఉంటారన్నారు. తమ స్మార్ట్ఫోన్ రిపేర్ పిక్-అప్, డ్రాప్ సేవను 25,000 పిన్ కోడ్లకు విస్తరించడం, దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉండే వినియోగదారులకు సేవలను అందించడంలో ఒప్పో అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. తాము తమ వినియోగదారులు ఎక్కడ ఉన్నా వారి సౌలభ్యం, సంతృప్తిని పునర్నిర్వచిస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి ఒప్పో అనుభవాన్ని సులభంగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు.